18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం | 3 డిసెంబర్ 2024 | పేజీలు 11

# గజ వాహనంపై పద్మావతి అమ్మవారి కటాక్షం

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదో రోజు సోమవారం రాత్రి పద్మావతి అమ్మవారు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. అడుగడుగునా

మిగతా 2లో





# అమ్మవారి సేవ పూర్వజన్మ సుకృతం

## వాహనసేవలో తరిస్తున్న శ్రీరంగం శ్రీవైష్ణవులు

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో



అమ్మవారు పలు వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సేవల్లో అమ్మవారి వాహనాలను మోస్తున్నది తమిళనాడులోని శ్రీరంగానికి చెందిన శ్రీవైష్ణవ సంప్రదాయపరులు. శ్రీరంగంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు శ్రీవైష్ణవ సంప్రదాయపరులు గత 32 ఏళ్లుగా విశేష సేవలు అందిస్తున్నారు. అమ్మవారి వాహనం మోతాదుకు మించి బరువు ఉన్నా కేవలం భక్తి భావంతో ఎంతటి బరువున్నా అమ్మవారి సేవలో తరిస్తున్నారు. ఒక్కో వాహనానికి మర్రిఊడలతో తయారు చేసిన 28 అడుగుల పొడువైన 4 తండ్లును, కొయ్యతో తయారు చేసిన రెండు అడ్డ పట్టీలు, గొడుగు పలకలు, ఇద్దరు అర్చకులు, గొడుగులు పెట్టేందుకు మరో ఇద్దరు ఉంటారు, వీటి అన్నింటినీ కలిపితే ఒక్కో వాహనం దాదాపు రెండున్నర టన్నుకుపైగా బరువు ఉంటుంది. ఉదయం, రాత్రి వాహనసేల్లో ఒక్కో వాహన సేవలో దాదాపు మూడు గంటలు పాటు బరువును మోస్తూ వాహన బ్యారర్లు తమ భక్తి భావాన్ని చూపుతున్నారు.

అంతేకాక మూడు గంటల పాటు నడుచుకుంటూ భుజం మీద మోస్తూ నాలుగు మాడా వీధుల్లో తిరగడమంటే సాధారణ విషయం కాదు, వాహన బ్యారర్ల తమ భుజాలు మీదమోయడం మూలంగా భుజంపై ఉబ్బి కాయ కాసినట్లు అనిపిస్తుంది. అయినా ఏ మాత్రం సంకోచించకుండా అమ్మవారి సేవలో తరిస్తున్నారు. శ్రీకాంతన్ నేతృత్వంలో 32ఏళ్లుగా అమ్మవారి వాహనసేవ కైంకర్యంలో పాలు పంచుకుంటున్నారు. వీరు మొత్తం 52 మంది ఉన్నారు. వీరు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఐటి రంగంలోను, రైల్వే ఉద్యోగులు, బ్యాంక్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. వీరితోపాటు విద్యార్థులు కూడా ఉన్నారు. శ్రీరంగంలోని శ్రీరంగనాథస్వామి వారి ఆలయంలోనూ వీరు ఇలాంటి సేవలు అందిస్తున్నారు. వీరు వాహనం మోసేటప్పుడు, వారి నడకలో నాలుగు రకాలైన విధానాలు

మిగతా 2లో

## బడా వ్యాపారాల పెత్తనం

# చిన్నమండీ వ్యాపారులపై బహిష్కరణ వేటు..!

సరుకు కొనద్దు.. వ్యాపారం చేయొద్దు
రైతుల పంట ఉత్పత్తులకు ధరలు పెంచుతున్నారన్న కుట్ర
రెండు రోజులుగా సరుకు కొనని వైనం
బయటి వ్యాపారులను బెదిరిస్తున్న పెద్ద మండి వ్యాపారులు




మార్కెట్ యార్డులో మేమే ఉండాలి.. ఆదాయం మాకే సొంతం... మరొకరికి అవకాశం ఇవ్వ కూడదు.. మా మండికే సరుకు రావాలి.. మా దగ్గరే బయటి వ్యాపారాలు కొనాలి.. చిన్న మండిలకు వెళ్లద్దు.. సరుకు కొనొద్దు.. వాహనాల్లో ఉత్పత్తులు తరలిం చొద్దు.. అంటూ హుకుం జారీ చేశారు.. రెండు రోజులుగా సరుకులు అమ్ముకోలేక.. చిన్నమండిల వ్యాపారులు తీవ్రంగా నష్ట పోతున్నారు.

**వి.కోట, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా పలమనేరు మార్కెట్‌యార్డ్ పరిధిలోని వి.కోట ఉపమార్కెట్‌యార్డ్ పంటఉత్పత్తుల విక్రయాలకు ప్రసిద్ధి. మూడు రాష్ట్రాల కూడలి కావడంతో రైతులు ఈ మార్కెట్ యార్డుపై ఆధారపడుతున్నారు. ఉత్పత్తులను తరలించి విక్రయిస్తున్నారు. అయితే పలువురు మండి వ్యాపారులు పెత్తనానికి తెరలేపారు. సుమారు మండీలు ఉంటే పది మంది యజమానులు ఒకటయ్యారు. చిన్న మండీల వ్యాపారులపై కక్ష గట్టారు. ఆదాయం మనకే సొంతం. ఇంకొకరు మండీలు ఏర్పాటు చేయకూడదు. ఎదుగొద్దు. వ్యాపారానికి రావద్దు. సరుకులు కొనొద్దు.ప్రతి సరుకు మన మండిలకే రావాలంటూ తీర్మానించారు. ఆ మేరకు సుమారు 15 మండిల వారిని బహిష్కరించారు. ఆ మండిలకు వచ్చే ఉత్పత్తులను తమిళనాడు, కర్ణాటక వ్యాపారులు కొనద్దని హుకుం జారీ చేశారు. కొనుగోలు చేస్తే సరుకులు మీకు ఇచ్చేది లేదని బెదిరించారు. మద్రాసు, కోయంబత్తూర్, మదురై,

మిగతా 2లో

# నీట మునిగిన పంట పొలాలు, చెరువులు కలెక్టర్ పరిశీలన

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట లో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ ముగించుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ పెంగల్ తుఫాన్ నేపథ్యంలో కురిసిన భారీ వర్షాల వలన నీట మునిగిన పంట పొలాలను గోకుల కృష్ణ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ సమీపంలో ఆర్డీఓ, సంబంధిత అధి కారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పడమటి కండ్రిగ రహదారిపై ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని, నీట మునిగిన వరి పైరును పరిశీలించారు. ఇంఛార్జి సహాయ సంచాలకులు వ్యవసాయ శాఖ కవిత వివరిస్తూ పడమటి కండ్రిగ రహదారి నీటిలో సుమారు 150 ఎకరాలకుపైగా వరిపైరు నీటమునిగిందని తెలిపారు. వరదయ్య పాలెంకు చెందిన రాళ్ల కాలువ, కాలంగి వరద నీటి ప్రవాహం సూళ్లూరుపేట పట్టణంలోని రైల్వే ట్రాక్ వద్ద కలిసే నేపథ్యంలో వరద నీరు వెనుకకు ఒత్తిడి వలన పడమటి కండ్రిగ రహదారి ప్రాంతాలపై నీటి ప్రవాహం వస్తుందని ఎస్ఈ తెలుగుగంగ ప్రాజెక్ట్ మదన గోపాల్ కలెక్టర్ గారికి వివరించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సదరు వై-పాయింట్ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభా వంతో గత అయిదారు రోజుల నుండి కురుస్తున్నటువంటి వర్షాలవల్ల తడ, వరదయ్యపాలెం,



సూళ్ళూరుపేట నియోజకవర్గ పరిధిలో ఎక్కువ శాతం వర్షపాతం నమోదయిందని, జిల్లాలో పలు ప్రాంతాల్లో ఎక్కడైతే వర్షపాతం వల్ల రోడ్లు తెగిపోయినవి, చెరువులు కట్టలు తెగిన వాటికి, పంట నీటమునిగిన నష్టాలను తదితరాల వాటి ఎన్యూమరేషన్ చేయడం జరుగుతోందని వాటిని పరిశీలించి జాబితా తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. వర్షాలకు దెబ్బ తిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించడం జరిగుతుందని, చెరువులు బ్రీచ్‌లకు మరమ్మత్తులు చేయడం

మిగతా 2లో

# శ్రీవారి దర్శన టోకెన్లు పంపిణీ



సీఎం, డిప్యూటీ సీఎంలకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి కృతజ్ఞతలు

4 లో

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పున: పరిశీలించాలి

కేంద్ర మంత్రికి వైకాపా ఎంపీల వినతి

వివరాలు 5లో

# పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి



చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

2 లో

## అమ్మవారి సేవ పూర్వజన్మ సుకృతం

(మొదటిపేజీ తరువాయి)

పాటిస్తారు. తద్వారా వాహనంపై ఉన్న అమ్మవారు, వాహన సేవ వీక్షిస్తున్న భక్తులు తన్మయత్వం చెందుతారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాలు వచ్చాయంటే వీరంతా తమ తమ ఉద్యోగాలకు సెలవులు పెట్టి వచ్చేస్తారు. వీరికి టిటిడి ఉచితంగా బస, భోజనం కల్పించి, వస్త్ర బహుమానం, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తోంది. వాహనసేవకులు మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీమహావిష్ణువు దేవేరి అయిన శ్రీపద్మావతి అమ్మవారిని తమ భుజస్కంధాలపై మోయడం పూర్వజన్మ సుకృతమన్నారు. అందరికీ ఈ అవకాశం రాదని, అమ్మవారి కృపతో తమ జీవితాలు సుఖసంతోషాలతో ఉన్నాయని తెలిపారు.

## బీసీ గురుకుల పాఠశాల ప్రారంభించిన ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్యానగర్ ఉన్న బిసి బాలికల వసతి గృహాన్ని గూడూరుకు తరలించారు. మౌలిక సదుపాయాలు లేక విద్యార్థిని లు అవస్థలు పడుతున్నారని ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ గూడూ పట్టణంలో పూర్తి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయించి



గురుకుల పాఠశాల తరలించారు. సోమవారం సాయంత్రం గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, నాయకులు గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారి సేవలో జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదో రోజు సోమవారం రాత్రి పద్మావతి అమ్మవారు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ దంపతులు శ్రీ పద్మావతి అమ్మవారి గజ వాహన సేవలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## పండ్ల పరిశ్రమ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

**చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమ కార్యదర్శి కట్టమంచి బాబి**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** జిల్లాలో పండ్ల పరిశ్రమ ఎదుర్కొంటున్న నష్టాలపై ప్రత్యేక



దృష్టి సారించాలని చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమ కార్యదర్శి కట్టమంచి బాబి ఆధ్వర్యంలో పండ్ల పరిశ్రమ సమాఖ్యసభ్యులు సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. పండ్ల పరిశ్రమ సమైక్య సభ్యులు పండ్ల పరిశ్రమలలో ఎదుర్కొంటున్నటువంటి సమస్యల గురించి సుదీర్ఘంగా కలెక్టర్‌తో చర్చించామని చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమ కార్యదర్శి కట్టమంచి బాబి మీడియాకు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పండ్ల పరిశ్రమ సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడ బ్యాంకర్స్‌తో సమావేశమై సమస్యల సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం కూడా జరిగినదని తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ హరీష్, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, సభ్యులు తలపలపల్లి బాబు రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, సమీర్ శర్మ, సోమశేఖర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 48 ఫిర్యాదులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేసి స్టేషన్‌కు వెళ్లి కూడా సరైన పరిష్కారం జరగని ఫిర్యాదుదారులకు భరోసా కల్పించి వారికి తగిన న్యాయం చేసి తక్షణమే పరిష్కరించాలననే ముఖ్య ఉద్దేశంతో ఈరోజు ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపరిష్కార వేదిక కార్యక్ర



మంలో జూమ్ ముఖాముఖి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి బాధితులు నేరుగా సంబంధపడిన స్టేషన్ అధికారులతో మాట్లాడే విధంగా ఏర్పాటు చేశారు తద్వారా అధికారులను కేసు వివరాలను అడిగి తెలుసుకొని బాధితుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన వారి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఎంతో ప్రయాసపడి న్యాయం జరుగుతూందనే ఆశతో తీరని కష్టం ఉంటేనే ప్రజలు ఎస్పీ కార్యాలయానికి వస్తారని, ఈ ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించ కూడదని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేషన్‌కి వెళ్లి పరిస్కరం కలగలేదని, మరలా ఎస్పీ కార్యాలయానికి ఫిర్యాదుదారులు వస్తే అధికారుల బాధ్యతారహితంగా భావించి చర్యలు తీసుకుంటానన్నారు. అందరితో జిల్లా ఎస్పీ మాట్లాడి సానుకూలంగా స్పందించి పరిష్కరించారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ కార్యాల యానికి 48 ఫిర్యాదులను వచ్చాయి వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రావిమనోహర ఆచారి శాంతిభద్రతలు పాల్గొన్నారు.

## మునక ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్ శ్రీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సూళ్లూరుపేట మున్సిపాలిటి పరిధిలోని వట్రపాలెంను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. ఎన్. విజయ్ శ్రీ సోమవారం పరిశాలించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి వరద బాధితులను పరామర్శించారు. అంతే కాకుండా వారికి అవసరమైన సహాయక చర్యలు తీసుకుని వారికి తోడుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట తహసిల్దార్ నరసింహరావులు పాల్గొన్నారు.

## చిన్నమండి వ్యాపారులపై బహిష్కరణ వేటు..!

(మొదటిపేజీ తరువాయి)

వేలూరు తదితర ప్రాంతాలకు సరుకు తరలించే వాహనాల్లో వారి సరుకు వేసుకోవద్దంటూ రెండు రోజులుగా పెత్తందారి పెద్ద వ్యాపారులు చిన్న వ్యాపారులను ముప్పతిప్పలు పెడుతున్నారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన పంట ఉత్పత్తులను అమ్ముకోలేక వారు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. బయట వ్యాపారులు సరకు కొనలేక వీరు ఇతర ప్రాంతాలకు తరలించలేక మండిలవద్ద సరుకు మగ్గుతోంది. రెండు రోజులుగా వాహనాలు కదలడం లేదు. ఏమి చేసుకోలేక దిక్కు చూతని స్థితిలో మదన పడుతున్నారు. మండీలు పెట్టుకోవద్దని చెప్పిన మీరు ఎలా మండిలు ఏర్పాటు చేసుకుంటారని సిండికేట్ మండి యజమానులు బెదిరిస్తున్నారు. మండి వ్యాపారుల సంఘంలో సభ్యత్వం ఇచ్చేది లేదని తెగేసి చెబుతున్నారు. కొత్త వారికి అవకాశం ఇచ్చే ప్రసక్తే లేదంటూ హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత అధికార పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండాపోయిందని వాపోయారు. సరుకులు కొనుగోలు చేయలేదు బహిష్కరించారని మార్కెట్ యార్డ్ కార్యదర్శి




దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదు. పెత్తందారి వ్యాపారుల కనుసన్నల్లో మార్కెట్ కమిటీ అధికారులు నడుస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో చిన్న వ్యాపారులపై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని వారు వాపోతున్నారు. రైతుల సర్కును కొనుగోలు పాట పాడేటప్పుడు తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. బహిష్కరణకు గురైన మండీ వ్యాపారులు వేలంలో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారన్న అక్కసుతోనే మండి సిండికేట్ పెత్తందారులు వీరిని బహిష్కరిస్తున్నట్లు సమాచారం. గంపగుత్తగా ఒకరిద్దరు నిర్ణయించిన ధరకే రైతు పంట ఉత్పత్తులైన టమోటా, బీన్స్,క్యాబేజ్, చిక్కుడు, మిరప తదితర ఉత్పత్తులు కొనుగోలు చేయాలి. అధికంగా కొనుగోలు చేస్తే రైతు బాగు పడతాడు. తక్కువకు కొనుగోలు చేసి అధికంగా అమ్ముకునే అవకాశం లేకుండా చిన్నమండిల వ్యాపారులు పోటీపడుతున్నారన్న కుట్రతో బహిష్కరణ వేటు వేశారని బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. మార్కెట్ కమిటీ ద్వారా అనుమతులు పొంది, మండిలు ఏర్పాటు చేసుకొని చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్న తమను బహిష్కరించడం తగదని వారు వాపోతున్నారు. జిల్లా అధికారుల స్పందించి బహిష్కరణ వేటు వేసిన వారిపై చర్యలు తీసుకొని తమ వ్యాపారం సజావుగా జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు.

## గజ వాహనంపై పద్మావతి అమ్మవారి కటాక్షం

(మొదటిపేజీ తరువాయి)

భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, చంద్రగిరి ఎంఎల్‌ఏ పులివర్తి నాని, బోర్డు సభ్యులు సుచిత్ర, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ శ్రీధర్, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## నీట మునిగిన పంట పొలాలు, చెరువులు కలెక్టర్ పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందని తెలిపారు. పంట నష్టం జరిగిన వాటి జాబితా తయారు చేసి నష్టపరి హారం ఇవ్వడం కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగు తుందన్నారు. తుఫాన్ వల్ల ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించి త్వరితగతిన సాధారణ స్థాయికి తీసుకురావడము జరుగుతుందని తెలిపారు. అనంతరం సత్యవేడు నియోజక వర్గంలో నివరదయ్య పాలెం మండలంలోని సంతవేలూరు చెరువు నిండి కలుజు పారుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. సదరు చెరువుకు ఒక భాగంలో బలహీనంగా ఉన్న కట్ట వద్ద ఇసుక బస్తాలతో అడ్డు కట్ట వేసి అవసరమైతే కరకట్టను బలోపేతం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అనంతరం జోరు వర్షంలోనూ శ్రీకాళహస్తి పట్టణం సమీపంలోని స్వర్ణముఖి నది ఆనకట్ట వద్ద వరద నీటి ప్రవాహాన్ని ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా



జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సాయం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, పాలిచర్లవారిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కోట గ్రానికి చెందిన కురుగొండ్ల కరుణ అనే పేద విద్యార్థిని పైచదుల నిమిత్తం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు ధాత్రుత్వంతో 20.వేల రూపాయలను ట్రస్టు సభ్యులు బాబు ద్వారా పాఠశాలలో అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులునాయుడు పేద ప్రజలకు సేవలను అందించడంలో దానగుణ చక్రవర్తి అని, పేద ప్రజలకు విద్యా, వైద్యంలో ఆయన అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ప్రజేంధర్ రెడ్డి, మాధవయ్య, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.



## పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు సహకరించండి

**వెంకటగిరి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు సహకరించాలని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, అండమాన్ నికోబార్ దీవుల టీడీపీ ఇన్చార్జి వెంపటి మాధవనాయుడు కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపిని కోరారు. సోమవారం ఆయన ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ సహాయమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. వారి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లు మాధవనాయుడ తెలిపారు. అరబ్ దేశాలన్నీ పర్యాటక అభివృద్ధితోనే ఆదేశ వృద్ధి రేటును పెంచుకొన్నాయని, ఎపి పర్యాటక అభివృ ద్ధికి ఎంతో అనుకేలమైందన్నారు. ఇక్కడ ఎన్నో ఆధ్యాత్మిక క్షేత్రాలు, కొండలు కోనలు, పకృతి సిద్ధంగా ఏర్పడ జలాశాలు వున్నాయని చెప్పారు. ఏపీలో పర్యాటక అభివృద్ధికి సహరించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన వివరించారు.



## తుఫాను వలన దెబ్బతిన్న వరిపంట సస్యరక్షణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాన్ వలన దెబ్బతిన్న వరి పంటలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యవసాయ అధి కారిణి జ్యోతి మాట్లాడుతూ ఫెంగల్ తుఫాను వర్షాలు ఆగేంతవరకూ వరికోతలు చేపట్టకూడదు. ముందు గానే పంట కోసి నూర్చిన ధాన్యాన్ని జాగ్రత్తగా సురక్షిత ప్రాంతంలో కప్పి వుంచి భద్రపరచుకోవలెను. పొలాల్లో నిలిచిన నీటిని బయటకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలి. నీటిలోమునిగి తడిచిన వరిపంటపై 5శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేసుకోవడం వల్ల మొలక రాకుండా వుంటుంది. ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటివరకూ మండల పరిధిలో సుమారు 142 హెక్టార్ల వరిపంట తుఫాన్‌కి దెబ్బతి ని నేల మీద ఒరిగిందని, తదుపరి రైతు సేవా కేంద్రాల అధికారులకు పంటనష్ట పోయిన రైతుల వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు సమర్పించవలసిందిగా ఆదేశించడమైనది.



## మహిళా లైంగిక వేధింపుల నిరోధ చట్టంపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.డి ఉమాదేవి ఆధ్వర్యంలో మహిళలు పని ప్రదే శాలలో లైంగిక వేధింపుల నిరోధ చట్టంపై సోమవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ బ్లాక్ సెమినార్‌హాల్ అవగాహన కల్పించారు. మహిళలను మాటలు, ప్రవర్తన, సైగలు, చేష్టలు ద్వారా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో వివిధ ప్రదేశాలలో లైంగిక వేధింపుల కేసులు వెలుగు చూస్తున్నాయని ఇలాంటి చర్యలకు చట్టం కఠినమైన శిక్షలు విధిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్టు అసిస్టెంట్ డాక్టర్.ఎం.ఇంద్రాణి, ఇతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.



## మాజీ సైనికుడికి అంతిమ వీడ్కోలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ నగర్ కాలనీ రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ సైనికులు ఎస్జిటి ఎన్.సుగుమర్ స్వర్గస్తులైనారు. సుగుమార్ దాదాపు 20 సంవత్సరాలు ఇండియన్ ఎయిర్ పోర్ట్‌లో పనిచేసే 1987వ సంవత్సరంలో రిటైర్డ్ అయ్యారు. ఆయన భౌతిక కాయానికి శ్రీకాళహస్తి మాజీ సైనిక సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు పులి శ్రీకాంత్. ఎస్ కిషోర్ కుమార్. ఏం ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్యలకు చరమగీతం పాడాలి : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు చరమగీతం పాడాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచించారు. సోమవారం ఉదయం1వ పట్టణం నుండి 2వ పట్టణం వెళ్లే మార్గంలో రైల్వే అండర్ బ్రిడ్జ వద్ద నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వాహనాల ద్వారా అండర్ బ్రిడ్జ నందు ప్రజలు ఎక్కువుగా ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని పోలీస్ డిపార్ట్మెంట్, ఆర్‌అండ్ బి, ఆర్టీసీ శాఖల అధికారులతో కలసి అండర్ బ్రిడ్జ నందు పర్యవేక్షించి ట్రాఫిక్ సమస్యలు లేకుండాచూడాలన్నారు. వాహనాలను జివిస్ రాయులు మీదుగా పంపేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సిఐ శేఖర్ బాబు, నాయకులు ఉన్నారు.



# ఇళ్లల్లోకి మురుగునీరు... పట్టించుకోని అధికారులు

### రోడ్డెక్కిన గ్రామస్తులు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి అర కిలో మీటరు దూరంలోని పంజాణిపత్రం గ్రామంలో వర్షంపడితే వీధిలోని మురుగు నీరు ఇండ్లలోకి వచ్చేస్తోందని ఈ విషయమై పలమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని గ్రామస్తులు సోమవారం సాయంత్రం రోడ్డెక్కారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు మండలస్థాయి అధికారులు గ్రామాల్లో ఫోటోలు తీసి పత్రికలకిచ్చి ప్రచారం చేసుకుంటున్నారే తప్ప పలుచోట్ల పారిశుద్ధ్యం అద్వాన్నంగా మారినా పట్టించుకున్న పాపన్న పోలేదని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ శాఖ అధికారులు వుండే పంజానిసత్రం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ దయనీయంగా వుందంటే పారిశుధ్య నిర్వహణ మండలంలో ఎలా ఉంటుందో ఊహించు కోవచ్చు. పంజాణిపత్రం గ్రామం మసీదువీధిలో మురుగునీటి కాలువ చెత్తాచెదరంతో దుర్గంధం వెదజల్లుతున్న ఇక్కడ పారిశుద్ధ్య పనులు పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. మురుగునీరు నిల్వ ఉండడంతో పురుగులు, దోమల సంచారం పెరిగి ప్రజలు జ్వరాలు బారిన పడుతున్నట్లు పంజాణిపత్రం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామాన్ని అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఈ ప్రాంత ప్రజలు అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు కాలవలు నిండి మసీదులోకి, ఇళ్లలోకి సైతం వస్తుందని స్థానికులు తెలిపారు. ఈ విషయంగా సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోవడం లేదని, సోమవారం సాయంత్రం పలమనేరు మదనపల్లి జాతీయ రహదారిలో బైఠాయించి న్యాయం చేయాలననే నినాదాలతో ధర్నా చేశారు. అధికార యంత్రాంగం పత్రికలలో ఫోటోలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించి ప్రజల ఆరోగ్య, ప్రాణ రక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పంజాణిపత్రం గ్రామాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి ఆర్య పారిశుద్ధ్య పనులను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## వైభవంగా లక్ష్మీ కాసుల హారం ఊరేగింపు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాల్లో సోమవారం గజవాహన సందర్భంగా సోమవారం ఉదయం శ్రీవారి లక్ష్మీకాసుల హారాన్ని శ్రీవారి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహించి మాడవీధుల్లో ఊరేగించి తిరుచానూరుకు తీసుకెళ్లారు. టీటీడీ అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లోని గరుడ సేవ మాదిరిగానే, తిరుచానూరు వార్షిక బ్రహ్మోత్సవంలో పద్మావతి అమ్మవారికి ఐదో రోజు సాయంత్రం గజవాహన సేవ ప్రాముఖ్యమైనదన్నారు. ఇందులో భాగంగా తిరుమల ఆలయంలోని లక్ష్మీ కాసులహారాన్ని మాడవీధుల్లో ఊరేగించి తిరుచానూరు ఆలయానికి తీసుకెళ్లి శ్రీ పద్మావతి అమ్మవారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సాయంత్రం నిర్వహించనున్న గజ వాహన సేవలో తిరుచానూరు పద్మావతి అమ్మవారికి లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ ఛాంపియన్‌కు డిగ్రీ కళాశాల విద్యార్థిని

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో బిఎస్సి మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కే.ఎన్. సుసిత్ర ఇటీవల తిరుపతిలో జరిగిన ఇంటర్ కాలేజీ మెట్ చెస్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి వెంకటేశ్వర యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారు. డిసెంబర్ 6 నుండి గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ ఛాంపియన్‌లో సుసిత్ర పాల్గొననున్నారు. విద్యతో పాటు క్రీడలో రాణిస్తున్న సుచిత్ర ప్రతిభను కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజులు కొనియాడారు. సుసిత్రకు ట్రైనింగ్ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డి.సుధారాణి అభినందించారు.





## ఎస్ఐని కలసిన తెదేపా మండలాధ్యక్షులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** నూతనంగా వచ్చిన ఎస్సై నాగేశ్వరరావును మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్‌రెడ్డి, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని ఆయా పంచాయతీ నాయకులను ఎస్ఐకి పరిచయం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు చట్ట ప్రకారం పని చేయాలని ఆయనను కోరారు. అనంతరం సిఐ రాంభూపాల్ తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.

# దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

### శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది అన్న సూక్తితో "శాంతస్ఫూర్తి సేవాఫౌండేషన్" స్థాపించబడిందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ అన్నారు. ఆదివారం కార్తీక అమావాస్యను పురస్కరించుకుని శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రుయా ఆసుపత్రి ప్రధాన ద్వారం ముందు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమానికి విరాళాన్ని అందజేసి.. లక్ష్మీ విష్ణుదేవులు, శివపార్వతుల కృపకు, అదేవిధంగా పితృదేవతల సంతృప్తికి వారి ఆశీర్వాదానికి మీరు, మీ కుటుంబ సభ్యులు పాత్రులు కావాలని కోరుతున్నానని అన్నారు. ఇలాంటి పుణ్యకార్యాలు నిరంతరం తమ ఫౌండేషన్ నిర్వహించడానికి దాతలు ఎవరైనా ముందు కొచ్చి ఆర్థికంగా సహాయం చేయదలిస్తే 9000469989 నెంబర్‌కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా పంపగల రని కోరారు.







# శ్రీవారి దర్శన టోకెన్లు పంపిణీ

## - సీఎంకు, డిప్యూటీ సీఎంకు టీటీడీ ఛైర్మన్ బీఆర్, ఎమ్మెల్యే ఆరణి కృతజ్ఞతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టిటిడి పాలకమండలి నిర్ణయం మేరకు తిరుమల శ్రీవారి దర్శనం స్థానికులకు కల్పించే జారీ చేసిన దర్శన టోకెన్లను సోమవారం మహతి కళాక్షేత్రంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ప్రతి నెల మొదటి మంగళవారం స్థానికులకు దర్శనం కల్పించాలని ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు టిటిడి పాలకమండలి తొలి సమావేశంలో స్థానికులకు దర్శనం పునరుద్దరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు స్థానికులకు దర్శనం శ్లాట్ టిటిడి కేటాయించింది. సోమవారం తెల్లవారుజామున మహతి ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లలో టోకన్లు జారీ చేశారు. టోకన్ల జారీని టిటిడి ఛైర్మన్, ఎమ్మెల్యే, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదిరిలు ప్రారంభించారు. తిరుమలలోని కమ్యూనిటీ హాల్ లో టోకన్ల జారీని టిటిడి ఛైర్మన్, ఎమ్మెల్యే, ఈఓ, అదనపు ఈఓలు ప్రారంభించారు. దీంతోప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు దర్శన భాగ్యం దక్కనుంది. దీనికోసం టోకన్లను రెండు రోజుల ముందు మహతీ ఆడిటోరియంలో తిరుమలవాసులకు బాలాజీనగర్ లోని కమ్యూనిటీ హాల్ లో టిటిడి ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నగర వాసులతోపాటు తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి వాసులకు దర్శనం కల్పించినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. స్థానికులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. స్థానికుల ఐదేళ్ళ కల నేటితో నెరవేరిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చి హామీ మేరకు టిటిడి స్థానికులకు దర్శనం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు



ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి వాసులతోపాటు చంద్రగిరి, తిరుపతి రూరల్, చంద్రగిరివాసులకూ శ్రీవారిదర్శనం కల్పించడం సంతోషమని చెప్పారు. చంద్రగిరి నివాసులకు శ్రీవారి దర్శనం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఛైర్మన్ బిఆర్ నాయుడులకు ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు. తన నియోజకవర్గంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారు, శ్రీవారిమెట్టు ఉన్నాయని ఆయన తెలిపారు. స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్దరణ జరిగిన ఈరోజు శుభదినమని ఈఓ శ్యామలరావు చెప్పారు. ప్రస్తుతం తిరుపతిలో రెండు వేల ఐదువందల మందికి, తిరుమలలో ఐదు వందల మందికి దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నెల మొదటి మంగళవారం దర్శనానికి ఆదివారం టోకన్లు జారీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు డా.ఎం.శాంతారాం, టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సివిఎస్‌వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాధం, ఎన్డీఏ కూటమి నేతలు నరసింహయాదవ్, ఆర్సీ మునికృష్ణ, ఈశ్వర్ రెడ్డి, మధు, మనోహరాచ్చారి, వరప్రసాద్, రాజా రెడ్డి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, పూసా మాధవరావు, రమేష్ నాయుడు, కూరపాటి సురేష్, మునస్వామి, యాదవకృష్ణ, ఆముదాల వెంకటేష్ పాల్గొన్నారు.

## తిరుమలలో స్థానికులకు దర్శన టోకెన్లు జారీ



**తిరుమల, మేజర్‌న్యూస్:** గత నెలలో జరిగిన తొలి టీటీడీ బోర్డు సమావేశంలో స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని తీర్మానం చేసిన మేరకు సోమవారం తిరుమల బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులుతో కలిసి తిరుమల స్థానికులకు దర్శన టోకెన్ల జారీని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్ధరించేందుకు తొలి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. శ్రీవేంకటేశ్వరుని దర్శనం చేసుకునే అవకాశం కల్పించడం పట్ల స్థానికులు ఎనలేని సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు.అనంతరం అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ తిరుమల, తిరుపతి రూరల్, అర్బన్, రేణిగుంట, చంద్రగిరి స్థానికులకు దర్శన కోటా ఖరారు చేసేందుకు టీటీడీ అధికారులు తీవ్ర కసరత్తు చేశారన్నారు. సామాన్య భక్తులు, ప్రత్యేక ప్రవేశ దర్శన కోటాకు ఎలాంటి అంతరాయం కలగకుండా స్థానికుల దర్శన కోటా పునరుద్ధరించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు శాంతారాం, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశ్వపవన యువవిచార గోష్ఠి జాతీయ సదస్సులో విసి కృష్ణమూర్తి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మైసూర్ నగరంలో శ్రీవ్యాసతీర్థ సంసోధన ప్రతిష్ఠానమం ఆధ్వర్యంలో జరుగుతున్న రెండురోజుల విశ్వపవన యువవిచారగోష్ఠి జాతీయ సదస్సుకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ. జిఎస్ఆర్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాసతీర్థముఖ్యులుతో కలిసి ఆయన జ్యోతిప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ద్వైతవే దాంత శాస్త్రంలోని రీసెర్చ్ మరింత లోతుగా చెయ్యాలని, అదే విధంగా యువత శాస్త్రాధ్య యనంలో ముందుకు సాగాలన్నారు. యువకులను ప్రత్యేకించి శాస్త్రాధ్యయనం పట్ల అభిరుచిని ప్రదర్శిస్తూ సంస్కృత సంరక్షణకు, శాస్త్రసంరక్షణకు పాటుపడాలని సూచించారు.

## కులనాయకుల సమన్వయంతో సర్వే పూర్తి చేయండి

### -ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసందానంతో ఇటీవల నిర్వహిస్తున్న సీడ్ సర్వేను స్థానిక కుల నాయకుల సమన్వయంతో పూర్తి చేయాలని పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పెద్దపంజాణి ఎంపీడీవోకు సూచించారు. సీడ్ సర్వే కుల గణన నివేదికలు సిద్ధం చేసే బాధ్యతను స్థానిక ఎంపీడీవోలకు ప్రభుత్వం అప్పగించింది. బాధ్యత అప్పగించిన అధికారులు మొక్కుబడిగా సీడ్ సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపడం గుర్తించిన సంచార జాతుల నాయకులు సోమవారం ఈ విషయాన్ని స్థానిక పలమనేరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కుల నాయకులతో మాట్లాడి వారి సమన్వయంతో సర్వే పూర్తి చేయాలని ఎంపీడీఓకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మాజీ ఎంపీపీ మురళీ క్రిష్ణ,సంచార జాతుల అధ్యక్షుడు రవి, కుల నాయకులు, వెంకటరమణ, రెడెప్ప,నాగభూషణం, వేణు, రమేష్, ఉమా, శంకరమ్మ, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 25 వినతులు

### – కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 25 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 25 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. అందులో ముఖ్యంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన టీడ్కో ఇండ్ల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్ నందు స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పిల్లలు ఆడుకునేందుకు ఇబ్బందిగా ఉందని, ఇకపై స్టాల్స్ కు అనుమతి ఇవ్వొద్దని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కోసం నగదు కట్టామని, ఇండ్లు ఇవ్వలేదని డబ్బులు తిరిగి ఇవ్వాలని, శ్రీవారి నగర్ లో విద్యుత్ దీపాలు వెలగలేదని, కాలువలు, రోడ్లు శుభ్రం చేయాలని, కుమ్మరులు తయారు చేసే వస్తువులను విక్రయించేందుకు నామమాత్రపు ధరలకు గదులు కేటాయించాలని, తుడా పరిధిలో ఎంఐజి ప్లాట్ కొన్నామని ఇప్పుడు స్థలం తక్కువగా ఉంది న్యాయం చేయాలని, కే.టి.రోడ్డు లో ఫాస్ట్‌ఫుడ్ నందు వచ్చే వ్యర్థాలు మురుగునీటి కాలువలో వదులుతున్నారని, ప్రకాశం పార్కు నందు జిమ్ పరికరాలు మరమ్మతులు చేయాలని, నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉండాలని పరిష్కరించాలని కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, సెక్రటరీ రాధిక, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, మేనేజర్ హాసిమ్, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని కలసిన చుడా ఛైర్ పర్సన్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (చుడా) ఛైర్ పర్సన్ కటారి హేమలత సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. చుడా ఛైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారి ఆయన్ను కలిశారు. ఆ మేరకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. రాజకీయ అనుభవంతో పాటు సీనియర్ నేతలైన మీలాంటి వారి సలహాలు, సూచనలతో చుడా అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు చిత్తూరు నాయకులతో పాటు పలమనేరు బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు, గంగవరం తెలుగు యువత అధ్యక్షులు గిరిధర్ గోపాల్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో నిండిన కృష్ణాపురం జలాశయం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయం గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిస్థాయిలో నిండింది. డ్యాంలో కుడి ఎడమ కాలల ద్వారా 16 చెరువులకు మీరు విడుదల చేసినారు. రాత్రి 9 గంటల పైన రెండు గేట్లు నీటిని విడుదల చేయనున్నారు. ఎస్ఆర్ పురం కార్వేటినగరం తమిళనాడు పల్లిపట్టు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు హెచ్చరిక జారీ చేశారు. గేట్లు ఎత్తే సమయంలో సైరన్ మోగిన తర్వాత నీటిని విడుదల చేయనున్నారు. అటు రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు కృష్ణాపురం జలాశయం అధికారులు పరిశీలిస్తున్నారు.

## సకాలంలో పీజీఆర్ఎస్ వినతులు పరిష్కరించాలి

### – నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నగర ప్రజలు వివిధ సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రాలు అందించారు. పలు సమస్యలపై కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. ఫిర్యాదులు, వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. గతవారం అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీవో-1, పింఛన్లు -2 చొప్పున మొత్తం మూడు వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### - ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలకు పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించవలసిందిగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పోలీసులను ఆదేశించారు. సోమవారం నగరం లోని స్థానిక ఏ ఆర్ పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు స్వయంగా ఫిర్యాదులను సేకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలోలి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ నెట్టి కంఠయ్య ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సేవలందించాలి : ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వైద్యులు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. అశోక ప్యాలెస్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖఅధ్యక్షులు డాక్టర్ టి.జనార్ధన్ అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆ పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. వైద్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడు తూ వైద్యులు వృత్తిపరంగానే గాక అనేక ప్రజాహిత కార్యక్రమాల్లో భా గస్వాములు కావాలన్నారు. వ్యాధుల నిరోధానికి ఆరోగ్య విషయాల్లో ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయాలన్నారు. ప్రస్తుత తిరుపతి ఐఎంఏ కార్యవర్గం బాగా పనిచేసినదని, కొత్తగా బాధ్యతలు చేపడుతున్న కార్య వర్గం కూడా బాగా పనిచేసి అటు ప్రజల్లోనూఇటు ఐఎంఏ లోనూ ప్రత్యేక గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి.పార్ధసారథి మాట్లాడుతూ వైద్యునిగా తన ఎదుగుదలకు తిరుపతి వైద్యులే ప్రధాన కారణమన్నారు. తాను ఆదోని ఎమ్మెల్యేగా ఉన్న ఎప్పు డు తిరుపతిని తలుచుకుంటూ ఉంటానన్నారు. టీటీడీ పాలక వర్గం సభ్యులు బి.భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తనకున్న పరిచయాల ద్వారా జాతీయస్థాయిలో వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. తిరుపతి ఐఎంఎ శాఖ నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఐఎంఏ బ్రాంచీలు వారి వారి ప్రాంతాలలోని వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకొని వైద్య సేవలు అందించాలని కోరారు. నేడు వైద్యులపై జరు గుతున్న దాడులు దురదృష్టకరమని, వాటి నిరోధించేందుకు ప్రస్తుతం ఉన్న చట్టాలలోకొన్ని సవరణలు చేయాలన్నారు. వేదికపై ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ విషయంలో సహకారం అందించాలని కో రారు అనంతరం తిరుపతి ఐఎంఎ శాఖ నూతన అధ్యక్షులుగా డాక్టర్ ఆర్‌ఆర్‌రెడ్డి, కార్యదర్శిగా డాక్టర్ ఎం.శ్యాంబాబు, కోశాధికారిగా డాక్టర్ పి రెడ్డపరెడ్డి, ఇతరకార్యవర్గ సభ్యులను ప్రమాణస్వీకారం చేశా రు. ఐఎంఏ జాతీయ పూర్వ ఉపాధ్యక్షులు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు మాట్లాడుతూ ఐఎంఎ తిరుపతి శాఖ రాష్ట్రం లోనే 3వ అతి పెద్ద ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అని తెలిపారు. వైద్యుల సమస్యల పట్ల పోరాడడంలో ముందుంటుందని, దశాబ్దాల కాలం నుంచి వైద్యు ల సమస్యలను సింగల్ విండో రిజిస్ట్రేషన్ విధానంతో అనుమతులు ఇవ్వాలని కోరారు. జనసేన జిల్లా అధ్యక్షులు, డాక్టరు పి.హరిప్రసాద్ మాట్లాడుతూ వైద్యులు ఎందులోనూ తక్కువ కాదు అని, ఈ వేదికపై ఇద్దరు ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎ.విజయ భాస్కర్ రెడ్డి ,రాష్ట్రసంయుక్త కార్యదర్శి డాక్టర్ టి. సేవకుమార్, తిరుపతి ఐఎంఏ శాఖ కార్యదర్శి సి వెంకట్రామన్, కోశాధికారి డాక్టర్ కె.కృష్ణ కాంత్, పసుపులేటి శివప్రసాద్ తిరుపతి ఐఎంఏ శాఖ సభ్యులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులు ఆర్ ఆర్ రెడ్డి తన కార్యవర్గాన్ని ప్రకటించి అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. కార్యదర్శి డాక్టర్ శ్యామ్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

## ఆకట్టుకున్న శిక్షా శాస్త్ర విభాగ ప్రదర్శిన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విశ్వవిద్యాలయం డిపార్ట్మెం ట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం బిఈడి విద్యార్థులుచే మూడు రోజులు పాటు నిర్వహించే వివిధ పాఠ్యంశా లను ఆకృతులను ఎగ్జిబిషన్ ను సోమవారం ప్రద ర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్-చాన్సలర్ ప్రొ.జిఎస్ఆర్ క్రిష్ణ మూర్తి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. విసి కృష్ణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు మౌఖింగా భోధించే విషయాలకన్నా, ప్రదర్శిని మాద్యమంగా భోధించే విషయాలు వారు మరింత చక్కగా గుర్తుపెట్టుకుంటారని తెలియజేశారు. భావి అధ్యాప కులైన బి.ఇడి విద్యార్థులు వారి శిక్షణసమయంలో ఇటువంటి ఆకృతులను నిర్మించి, పాఠశాలల్లో భోధించడం అత్యంత ఉత్తమమార్గమని, విద్యార్థులును తయారు చేస్తున్న విభాగ అధ్యాపకులును అభినందిచారు. రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ మాట్లాడుతూ చక్కటి మోడల్స్ విద్యార్థులు నిర్మించారని, ఇటు వంటి నిర్మాణాల ప్రదర్శిన ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను అధ్యయనం చేసే సందర్భంలో ఎంతో ఆకర్షితులయ్యి, విషయాన్ని త్వరగా గ్రహిస్తారని తెలియజేసి, విభాగ అధ్యాపకులను అభి నందిచారు. ఈ కార్యక్రమంలో శిక్షావిభాగం అధ్యక్షురాలు ప్రొ.కె.కాదాంబిని, వరిష్టాచార్యులు ప్రొ.పి.వెంకటరావు, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ, ప్రొ.ఎస్.మురళీధర రావు, ఎ.పి.ఆర్.ఓ డా.కనపాల కుమార్, కోఆర్డినేటర్ ప్రొ.ఎ.సచ్చిదానందమూర్తి, అధ్యాపకులు డా.ఎ.సునీత, డా.ఎస్.వైష్ణవి, డా.ఎ.చారుకేశ్, డా.లక్ష్మణ్ కుమార్, డా.కుమార్ బాగేవాడి మర్ మరియు విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సులభతరంగా బిల్లు చెల్లింపుకు క్యూఆర్ కోడ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ బిల్లులు ప్రజలు సులభతరంగా చెల్లించేందుకు క్యూ ఆర్ కోడ్ ను ప్రవేశపెట్టినట్లు ఆపరేషన్ సబ్ డివిజన్-1డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.ఆంజనే యులు ఒక ప్రకటలో తెలియజేశారు. ఈ మేరకు సోమవారం క్యూఆర్ కోడ్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వినియోగదారులందరూ బిల్ చివర ఇచ్చిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పేటీయమ్, గూగుల్, ఫోన్ పే వంటి ఆన్లైన్ ఆప్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.అంతే కాకుండా విద్యుత్ వినియోగదారులకు ఏదేని చిన్న విద్యుత్ సమస్య ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకు వస్తే సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు.

## మలబార్ లో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్థానిక బాలాజీ కాలనీలోని మలబార్ గోల్డ్, డైమండ్స్ షో రూమ్ లో ఏర్పాటుచేసిన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనను మహిళలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం హెడ్ రెజీష్ మాట్లాడుతూ షోరూంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ఈనెల 8వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో ప్రతి కొనుగోలుపై 25 శాతం వరకు తగ్గింపు ఉంటుందని, జెమ్ స్టోన్, అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం తగ్గింపును, వజ్రాల విలువపై 25 శాతం వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ ప్రదర్శనలో సరికొత్త డిజైన్లు ఆకర్షణ ఏమైనా ఆభరణాలు లభిస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రధాని ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : చిత్తూరు కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లాకు సంబంధించి టమోటా పంటను రబీ సీజన్‌లో బీమాకు గుర్తించారని, రైతులు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు ఉద్యాన పంటల భీమా పథకం : రబీ 2024-25 పోస్టర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన, వ్యవ సాయ, పశు సంవర్ధక శాఖల అధికారులు మధుసూదన్ రెడ్డి, మురళీ కృష్ణ, డా. ప్రభాకర్, ఎల్‌డిఎం హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్ కు చిత్తూరు జిల్లాకు టమోటా పంటను బీమాకు ప్రభుత్వం గుర్తించడం జరిగిందని, భీమా పొంద దలచిన రైతులు ముందుగా ప్రీమియం చెల్లించి పంట నమో దు చేసుకోవలసిఉంటుందన్నారు. ఒక ఎకరాకు-రూ. 1,250, చెల్లిస్తే రూ.25,000 పంట భీమాకు అర్హులు అవుతారన్నారు. ప్రీమియం చెల్లింపడానికి చివరి తేదీ:15 డిసెంబర్ 2024 అన్నారు. అక్టోబర్ 1వ తేది నుండి టమోటా నాటిన రైతులు అర్హులవుతారన్నారు. బ్యాంకుల ద్వారా పంట రుణం పొందిన వారు రుణం పొందిన బ్యాంకు నుండి భీమా కొరకు ప్రీమియం చెల్లించవచ్చునని, పంట రుణం తీసుకోని రైతులు, కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా లేదా గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, నేషనల్ క్రాప ఇన్సూరెన్స్ పోర్టల్





ద్వారా నేరుగా వెబ్ సైటు లేదా మొబైలు ఆప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఇతర వివరాలకు తమ పరిధిలోని ఉద్యాన అధికారిని కాని, రైతు సేవా కేంద్రం సిబ్బందిని లేదా ఇఫ్కో బీమా కంపెనీ ఏజెంట్ అల్లా బకాష్ 9704993284 ను సంప్రదించవచ్చన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పునః పరిశీలించాలి

### - కేంద్ర మంత్రి హెచ్.డి. కుమార స్వామిని కలిసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారం ఆర్‌ఐఎన్ ఎల్ ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణను పునఃపరిశీలించాలని కోరుతూ సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖా మంత్రి హెచ్.డి. కుమార స్వామిని కలిశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపీలు వైవి సుబ్బారెడ్డి, విజయ సాయి రెడ్డి, పివి మిదున్ రెడ్డి, మేడా మల్లికార్జున రెడ్డి, మద్దిల గురుమూర్తి, అయోధ్య రామి రెడ్డి గొల్ల బాబూరావు, గుమ్మా తనూజా రాణి పాల్గొన్నారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారం (ఆర్‌ఐఎన్‌ఎల్) ఒక దశాబ్దం సుదీర్ఘ ప్రజా ఆందోళన తర్వాత స్థాపించబడిందని అందుకోసం 32 మంది తమ ప్రాణాలను అర్పించారని, "విశాఖ ఉక్కు-ఆంధ్రుల్లహక్కు" అంటూ దశాబ్ద కాలం పాటు సాగిన ప్రజా ఆందోళన ఫలితంగా 1970 ఏప్రిల్ 17న అప్పటి భారత ప్రధాని విశాఖపట్నంలో స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ప్రకటించారని ఆయనకి గుర్తు చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ద్వారా విశాఖపట్నం నగరంలో దాదాపు 20 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నదని రాష్ట్రంలో ఇది అతిపెద్ద ప్రభుత్వ రంగ పారిశ్రామిక యూనిట్ అని ఆయనకి వివరించారు. ఇది భారతదేశపు మొట్టమొదటి తీర ఆధారిత ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ అని, మౌలిక సదుపాయాలు, తయారీ, ఆటోమొబైల్ రంగాల అవసరాలకు అనుగుణంగా ఉక్కు ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తుందని వారికి తెలియజేశారు. 2002 నుండి 2015 మధ్య ఈ ప్లాంట్ మంచి పనితీరును కనబరిచి సానుకూల లాభాలను ఆర్జించిందని కేంద్ర మంత్రికి వివరించారు. 2002లో స్టీల్ ప్లాంట్ పరిస్థితి బాగా లేదని పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణ బోర్డు (బి.ఐ.ఎఫ్.ఆర్) నివేదిం చబడిన తర్వాత ప్లాంట్ ఆచరణాత్మకంగా మారిందని ఆయనకి తెలియజేశారు. ప్రస్తుతం దాదాపు 19700 ఎకరాల భూమి ఉందని, పట్టణ ప్రాంతంలో ప్లాంట్ ఉన్న ప్రదేశం వేగంగా విస్తరిస్తున్న కార ణంగా ఈ భూముల విలువ కేవలం లక్ష కోట్ల రూపాయలను దాట వచ్చని ఆయనకి చెప్పారు. తెలుగు వారి సంకల్పానికి విశాఖ ఉక్కు కర్మాగారం నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుందని అందువలన విశాఖప ట్నంలోని విశాఖ ఉక్కు కర్మాగారం (ఆర్‌ఐఎన్‌ఎల్) ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణను పునఃపరిశీలించాలని, ప్లాంట్‌ను తిరిగి ట్రాక్‌లోకి తీసుకురావడానికి ఇతర అవకాశాలను అన్వేషించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అభ్యర్థించడం జరిగింది.

## రాష్ట్రా స్థాయి అబాకస్ పోటీల్లో బృందావన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో చిత్తూరు నగరంలోని స్థానిక సంతపేటకు చెందిన బృందావన్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆ పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా నందు గల శ్రీ నారాయణి స్కూల్ శ్రీపురంలో డిసెంబర్ ఒకటవ తారీఖున 11వ రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో చిత్తూరు పట్టణము నందు గల బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాల నుంచి 64 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినదని, వారిలో పి. సుదిక్ష ఏడవ తరగతి విద్యార్థిని ఛాంపియన్షిప్ సాధించగా, ఎనిమిది మంది మందివిద్యార్థులు విన్నార్సాను 16 మంది విద్యార్థులు రనర్స్‌గా విజయం సాధించడం జరిగినదని తెలిపారు. విజేతలగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి, పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ అభినందనలు తెలియజేయడంజరిగిందన్నారు.

## జనసేన పార్టీలో చేరిన 60 మైనార్టీ కుటుంబాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చదల గ్రామం నందు సోమవారం ఎన్‌విఆర్ ట్రస్ట్ అధినేత జనసేన నేత ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చౌడేపల్లి మండలం దాదేపల్లికి చెందిన 60 మైనార్టీ కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చదళ్ళ గ్రామంలో వేణుగోపాల్ రెడ్డి ఎన్‌విఆర్ ట్రస్ట్ ద్వారా మా మైనార్టీల కుఎన్నోరకాలుగా సేవలు అందించారనిఅలాంటిది ఇపుడు జనసేన పార్టీ అధినేత ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పార్టీలోకి చేరడంతో వారిపై నమ్మకం, అభిమానం మరింత పెరిగిందని. దాదాపు మైనార్టీలో అరవై కుటుంబాలు ఆయన సమక్షంలో జనసేన పార్టీలోకి చేరామని. ఇక మీదట మా మైనారిటీ కుటుంబాలు అందరు ఆయన వెనకే ముందుకు నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి, నరేంద్రరెడ్డి, పగడాల రమణ, చిన్న రాయల్, చైతన్య,నారయణ రెడ్డి, నరేష్, జావేద్, ఫరీద్ ఖాన్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయంలో కూలిన వృక్షం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** ఫెంగల్ తుఫానుతో కురుస్తున్న భారీ వర్షానికి సోమవారం తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం ఆవరణలో గల ఓ వృక్షం కూలి పోయింది. ఈ ఘటనలో తొట్టంబేడు వ్యవసా య అధికారి కార్యాలయానికి చెందిన ప్రహరీ నేల పడిపోయింది. వృక్షం కూలినపుడు అక్కడ ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సాధారణంగా సోమవారం రోజున పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు తహసీల్దారు కార్యాలయానికి వస్తుంటారు. అయితే వర్షం కారణంగా ఫిర్యాదు దారులు ఎక్కువగా రాలేదు. వృక్షం కూలిన సమయంలో అక్కడ ఎవరూ లేకపో వడంతో ప్రాణనష్టం తప్పింది. అధికారులు స్పందించి పడిపోయిన వృక్షాలను తొలగించాలని కోరుతున్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి మృతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ పొట్టగానిపల్లి గ్రామానికి చెందిన గోపాల్ కుమారుడు విజయేంద్ర రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయారు. గత రెండు రోజుల్లో బావిలో చేపట్టుగా ఆచూకీ దొరకలేదు. కాగా సోమవారం గంగవరం మండలం కల్లుపల్లి గ్రామ సమీపంలోని బావిలో శవమై తేలాడు. బావి వొద్దున వున్న ద్విచక్రవాహనం మరియు టవల్ ను గుర్తించి శవాన్ని విజయేంద్ర కుటుంబ సభ్యులు గుర్తుపట్టారు. మృతి చెందిన విజయేంద్రకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు గంగవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని శవపరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా జేపీ నడ్డా జన్మదిన వేడుకలు



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గోవిందరాజ స్వామి గుడి దక్షిణ మాడవీధి లోని బిజెపి కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంత మునుపు స్థానిక వినాయక సాగర్ లోని సంకల్ప సిద్ధి వినాయక స్వామి ఆలయంలో జేపీ నడ్డా ఆరోగ్యంగా జీవించాలని మరిన్ని ఉన్నంతపదవులు అధిరోహించాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, కట్టమంచి చంద్రబాబు యాదవ్, ప్రభాకర్ నాయుడు, జనార్దన్ రెడ్డి, మస్తాన్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ముస్తఫా, మనీ సుబ్రహ్మణ్యం, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు వ్యవసాయ ఆధారిత పంటల బీమా పథకం: రబీ 2024-25 పోస్టర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ, మధుసూదన్ రెడ్డి, డా. ప్రభాకర్, ఎల్ డి ఎం హరీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫానులు, కరువు, అకాల వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ పథకం పై ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేస్కున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ పథకానికి అర్హులన్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి వరి పంటకు ప్రతి ఎకరానికి రూ.42,000 బీమా ఉందని, రైతు ప్రీమియం వాటా ఎకరానికి రూ. 84 రూపాయలు ఉందని, వేరుశెనగ పంటకు ప్రతి ఎకరానికి రూ.30,000 బీమా ఉందని, రైతు ప్రీమియం వాటా ఎకరానికి రూ. 60 ఉందని అన్నారు. వరి పంటకు సంబంధించి బీమా చెల్లించ గల చివరి తేది 31 డిసెంబర్, వేరుశెనగ పంటకు బీమా చెల్లించ గల చివరి తేది 15 డిసెంబర్ అని అన్నారు. ప్రీమియం చెల్లించడంలో సలహాలు సందేహాల కొరకు టాటా ఏ ఐ జి టోల్ ఫ్రీ నెం:1800-209-3536, ఎన్ సి ఐ పి హెల్ప్ లైన్ నెం:14447, ఈ మెయిల్‌ల ద్వారా సంప్రదించవచ్చన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులుకు సకాలంలో వైద్యం అందించాలి

### - జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందించాలని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శ్రీరామ్ నగర్ కాలనీలో యు



పిహెచ్‌సి సెంటర్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. యుపిహెచ్సి పరిధిలో చిన్నపిల్లలు వారికి అందాల్చిన టీకాలను సకాలంను అందించాల న్నారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. అనంతరం గజేంద్ర నగర్. భాస్కర్ పేట యు పి హెచ్ సి పరిధిలో సచివాలయాలు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను వారికి వివరించి ఆయుష్మాన్ భారత్ ఐడి, ఆర్ సి హెచ్ ఐ డి తదితర కార్యక్రమాలు గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ వైద్యులు డాక్టర్ బాలు. ఆయుర్వేద డాక్టర్ శైలజ డాక్టర్ స్రవంతి. డాక్టర్ రెడ్డి రూపేష్. డిపిఓ ప్రకాష్, ఎస్ ఓ నాగేంద్రబాబు. సూపర్వైజర్లు కళావతి. సురేష్ బాబు. ఏఎన్ఎంలు. ఆశా కార్యకర్తలు. సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్జీరంగా కళాశాల విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ చాటా రు. ఈ మేరకు సోమ వారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తిరుపతి, బాపట్ల, నైరా వ్యవసాయ కళాశాల ప్రాంగణాల్లో మూడు విడతల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ మూడు విడతల పోటీలలో శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థుల జట్టు బిస్కెట్ బాల్, టేబుల్ టెన్నిస్ విభాగాల్లో విజేతలుగా నిలిచారు. చెస్(మహిళ) రన్నర్ అప్ గాను, లాంగ్ జంప్ లో రెండవ స్థానం హై జంప్ లో మూడో స్థానం దక్కించుకున్నారు. నైరా వ్యవసాయ కళాశాల వేదికగా ఆఖరి విడతలో జరిగిన క్రీడా పోటీలలో తిరుపతి కళాశాల జట్టు ఫుట్ బాల్ విజేతగా, 100 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానంలో, 200 వందల మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానంలో 100 మీటర్ల రిలేలో మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎన్జీరంగా అంతర కళాశాలల క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలుగా నిలిచిన శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.వి.రమణ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధం చేయడానికి కృషి చేసిన వ్యవసాయ కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి ఎం.ఎస్.వి.చలం, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ రవికాంత్ రెడ్డి, వ్యాయామ అధ్యాపకురాలు జి.రాజేశ్వరి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## అదుపుతప్పి వ్యక్తిని ఢీకొన్న కారు



**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** ఇసుక గుంట గ్రామం పరిధిలో హిందూస్తాన్ కోకో కోల ఫ్యాక్టరీ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో తొండమాన్ పురం గ్రామానికి చెందిన బాపన శ్రీనివాసులు ఎదురుగా రాంగ్ రూట్లో అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి ఇతన్ని ఢీకొంది అతను గాయాలతో తిరుపతిలో ఉన్న కీర్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డిఐజి సోదాలు




**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సిబ్బందిపై నిత్యం ఆరోపణలు రావడంతో ఇక్కడ తనిఖీలు చేపడుతున్నామని డిఐజి గిరిధర్ తెలిపారు. సోమవారం ఉదయం నుండి డిఐజి గిరిధర్ ఆధ్వ ర్యంలో డియర్ శ్రీరామ్ పలువురు ఆడిట్ అధికారులతో సంయుక్తంగా సోదలలో కార్యాలయ సిబ్బందిని కార్యాలయం బయట ఉంచి క్షుణ్ణం గా రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి గిరిధర్, రిజిస్ట్రే షన్ శాఖ ఏఐజి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములు రిజిస్ట్రేషన్ అయినట్లు తమకు పలు ఫిర్యాదు చేశారు అని ఆ విషయమై సోమ, మంగళవారాల్లో ఇక్కడే ఉంటూ పరిశీలిస్తాం అని, అక్రమ రిజిస్ట్రేషన్ జరుగుతున్న కోణంలో కూడా విచారణ చేస్తున్నాం. అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నాం అని తెలిపారు.అలాగే ఇక్కడ సీనియర్ సబ్ రిజిస్టర్ ను త్వరలోనే నియమిస్తాం అని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరిని వదలం హెచ్చరించారు.

## మానవ హక్కులపై అవగాహన తెలుసుకోవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మానవ హక్కులపై అవగాహన కల్పించుకొని, తద్వారా మనందరినీ మనం పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు తెలిపారు. ఈనెల 10వ తేదీన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించే వ్యాసరచన, వక్తృత్వ పోటీల గోడపత్రికను ఎస్వీయూలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి, కల్చరల్ కోఆర్డినేటర్ డా.పత్తిపాటి వివేక్, మానవ హక్కుల విభాగ ఒప్పంద అధ్యాపకులు డా. గట్టు రంజిత్ కుమార్, డా.రవిబాబు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన రవి నాయుడు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఎన్నికల కోడ్ ఉల్లంగించిన శాప్ చైర్మన్ రవి నాయుడు కోర్టుకు హాజరయ్యారు. యువగళం పాదయాత్ర సందర్భంగా నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించిన యువగళం వలంటీర్ల కోఆర్డినేటర్ రవి నాయుడుపై తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అందులో భాగంగా సోమవారం తిరుపతి కోర్టుకు హాజరై రెండు పదివేల షూరిటీలను కోర్టుకు సమర్పించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ అక్రమంగా కేసులు బనాయించి తిరుపతి రూరల్ తహసిల్దార్ ద్వారా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేయించారన్నారు. తనపై పెట్టిన కేసులు దొంగ కేసులని, కేవలం రాజకీయ కక్ష సాధింపుతో పెట్టిన కేసులన్నారు.

## వీ రన్ ఫర్ తిరుపతి పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 8 తేదీన తిరుపతిలో నిర్వహించనున్న వీ రన్ ఫర్ తిరుపతి ఈవెంట్ పోస్టర్‌ను సోమవారం శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో 10, 5, 3 కిలో మీటర్లు 3 విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఇందులో మొదట విజేతకు 60 వేలు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారానే మానసిక ఉల్లాసం శారీరిక దృఢత్వం ఏర్పడుతుందని తెలియ జేశారు. నగరంలో జరిగే వీరన్‌ఫర్ తిరుపతి వాసులు పాల్గొనాలని కోరారు. కూటమి ప్రభుత్వం డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టీ షర్ట్, మెడల్, ఈ సర్టిఫికెట్ అందిస్తున్నామని ఈవెంట్ నిర్వాహకురాలు రాఘవేనా తెలియజేశారు.

## శ్రీకొండ మల్లీ శ్వర స్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి పాలాభిషేకం జరిగింది.సోమవారం కొండమల్లేశ్వర శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## పంటకు బీమా చేయండి... రక్షణ కవచం పొందండి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రబీ 2024-25 సీజన్ కు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రతి రైతు పంట భీమా చేస్కోవాలని మండల వ్యవసాయ అధికారిని స్రవంతి తెలిపారు. పంటల భీమా యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే- తూఫాన,కరువు,అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటదిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. ఎంపిక చేసిన పంటలు ను సాగు చేస్తూ వాటిని ఈ- లో నమొదు చేస్కొని నిర్ణీత సమయం లో ప్రీమియం చెల్లించి కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ భీమా పథకం లో చేరడానికి అర్హులు అని తెలిపారు. తిరుపతి జిల్లా లో వేరుశెనగ కి రూ.480లు (ఒక ఎకరాకు), వరికి రూ.630 (ఒక ఎకరాకు) రైతులు సచివాలయంలో కానీ మీ సేవా కేంద్రాల్లో కానీ ప్రీమియం చెల్లింపు చేసి రసీదు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## కత్తర్ దేశంలో ప్రభుత్వ విప్ థామస్‌కు స్వాగతం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్‌కు కత్తర్ దేశంలో ఘన స్వాగతం లభించింది. ప్రభుత్వ విప్ థామస్ సోమవారం దోహా సిటీ అహ్మద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టుకు చేరుకున్నారు. ఎయిర్పోర్టులో గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ నాయుడు మరియు అతని టీం ఎమ్మెల్యే థామస్‌కు స్వాగతం పలికారు.

## వాసుకి మాజీ ఎమ్మెల్యే బియ్యపు శ్రద్ధాంజలి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం బసవయ్య పాలెం వేమ మధు కుమారుడు వేము వాసుదేవ్ అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజూరు లక్ష్మణ గిరిబాబు. వల్లం గోపి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసిన వారిని గుర్తించండి సార్...

**- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ముందు కుప్పం యువ నాయకులు మొర**



కుప్పం, మేజర్‌న్యూస్: గడిచిన ఎన్నికల్లో పార్టీకి కష్టపడి పనిచేసిన కుప్పం యువతను పట్టించుకోవాలని కుప్పం యువ నాయకుల బృందం సోమవారం అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, మంత్రి నారా లోకేష్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. గత ఐదు సంత్సరాల వైసీపీ హయాంలో ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొని పార్టీకి కష్టపడి పని చేసినట్లు చంద్రబాబుకు వివరించారు. కుప్పంలో వైసీపీ ఆగడాలు ఎక్కువై కార్యకర్తలు ఇబ్బందులు పడినా పరిస్థితుల్లో తాము వారికీ అండగా ఉండి పార్టీ పటిష్ఠతకు కృషీ చేశామని తెలిపారు.వైసీపీ ఎన్ని రకాలుగా ప్రలోభాలు పెట్టినా తల వగ్గకా పార్టీ అభివృద్దే తమ అభివృద్ధిగా భావించి పార్టీ వెంటే నడిచామని, పార్టీ, నాయకులు ఏ పని చెప్పినా సకాలంలో పూర్తి చేశామన్నారు.ఎన్నికల సమయంలో వైసీపీ దాడులు ఎదుర్కొని తమ తమ పరిధిలో అధినేత గెలుపుకు కృషీ చేశామని బాబుకు వివరించారు.అలాంటి తమను, కుప్పం నియోజకవర్గ యువతను పార్టీ అధికారంలోకి వచ్చాకా గుర్తింపు ఇవ్వాలని కోరారు.నామినేటెడ్ పదవుల్లో కుప్పం యువతకు పెద్ద పీట వేయాలని చంద్రబాబు ముందు యువ నాయకులు తమ గోడు వివరించారు. దీనిపై అనుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు నామినేటెడ్ పదువల్లో యువతకు పెద్ద పుట వేయనున్నట్లు హామి ఇచ్చారని తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో సైతం యువతకి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధినేత చెప్పినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మురళి, తెలుగు యువత అధ్యక్షులు, సుబ్బు, బాలు, మంజు, కర్లగట్టు పార్టీ అధ్యక్షులు గిరిధర్ పాల్గొన్నారు.

## మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను విజయవంతం చేయండి

**పాకాల, మేజర్ న్యూస్:** డిసెంబర్ 7 వ తేదీ జరిగే మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. ఆయన సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 7 వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారన్నారు.కావున మండలంలోని 69 ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఆ రోజు ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణంలో రాజకీయలకు అతీతంగా నిర్వహించాలని కోరారు. ముందుగా పాఠశాల తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలని అన్నారు.ఆ రోజు ముందుగా తల్లిదండ్రులకు పాఠశాలకు స్వాగతం పలికాలని కోరారు.వచ్చిన తల్లిదండ్రులకు తిథి భోజనం ఏర్పాటు చేయాలని కోరారు.దానికన్నా ముందుగా ప్రభుత్వం సరఫరా చేసిన విద్యార్థుల హోలిస్టిక్ ప్రగతి కార్డ్స్ ను పూర్తి చేసి ఆ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అందచేయాలన్నారు.10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క ప్రతిభను సమావేశంలో తెలియచేయాలన్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద పెట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు,తల్లిదండ్రులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయాలని కోరారు.పరీక్షల యొక్క ఫలితాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆన్లైన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజ,మహమ్మద్ రఫీ, చౌదరి, మోహన్, ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖకు రూ.8 లక్షల 50 వేలూ నష్టం

**- తిరుపతి నగరంలో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది..**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా నగరంలో కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు నేలకూలాయి.దీని వల్ల విద్యుత్ శేఖ కు రూ. 8 లక్షలు వాటిల్లినట్టు ఆపరేషన్ టౌన్ డివిజన్ విద్యుత్ కార్య నిర్వహ అధికారి విన్నకోటి చంద్ర శేఖర్ రావ్ తెలిపారు.చెట్లు తీగలు పై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, సకాలంలో పునరుద్ధరించి నట్లు వివరించారు. నగరంలో స్తంభాలు, 20 ట్రాన్స్ఫార్మర్లు అగ్ని ప్రమాదం జరిగింది, 500 మీటర్లు కండక్టర్ లైన్స్ పాడయ్యాయిన్నారు. జరిగింది సకలంలో పునరుదరించినట్లు కార్య నిర్వహణ అధికారి వివరించారు. సోమవారం ఉదయం బిటి.ఆర్ కాలని, మంగళం , చైతన్యం పురం, కృష్ణా పురం, పాత రేణిగుంట, కరకంబాడి,మామండూరు,గాజుల మండ్యం ఎస్టేట్ నందు పలు గ్రామాలను సోమవారం విద్యుత్ కార్య నిర్వాహ అధికారి చంద్ర శేఖర్ రావ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఎక్కువగా నగరంలో పాత రేణిగుంట, కారకంబాడి ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని వివరించారు. పైన తెలుపబడిన గ్రామాలకు కార్య నిర్వ అధికారి ఆదేశాలతో అధికారులు విద్యుత్ ఆదివారం సాయంత్రం నే విద్యుత్ సరఫరా చేయడం జరిగింది. కార్య నిర్వహ అధికారితో పాటు రేణిగుంట ఏడి, రమేష్ , విద్యుత్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

### విజయ మాంబాపురం ఎస్టీ కాలనీ పరిశీలించిన ఎంపీడీవో

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** విజయ మాంబాపురం ఎస్టీ కాలనీ ఎంపీడీవో చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీని తుఫాను వర్షాల ప్రభావ కారణంగా సందర్శించారు. గ్రామస్థుల ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా వర్షపు నీరు నిల్వ ఉన్నందున గ్రామ పంచాయతి సిబ్బంది చే తొలగిస్తామన్నారు. తుఫాను సమయంలో జాగ్రత్తగా ఉండాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈ వివో పి ఆర్ డి నాగరత్నమ్మ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల చొరవతో వర్షం నీరు మళ్లింపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో పారిశుధ్యానికి పెద్దపీట వేసేందుకు మన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవ చూపెడుతున్నారు. సోమవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడా మురుగునీరు నిలవలేకుండా ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి చొరవ తీసుకొని వెంట వెంటనే సమస్యలను పరిష్కరిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్. తెలుగుగంగ కాలని వద్ద మురుగునీరు ఎటూ పోకుండా దుర్గంద భరితంగా దుర్వాసనతో దగ్గరలో సరస్వతీ బాయి మున్సిపల్ హైస్కూల్. మహిళా డిగ్రీ కళాశాల. 22 వవార్డు సచివాలయం. నివాసితులు దుర్గంధం భరించలేక ఆ వార్డు ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జికి తెలియజేశారు. నెమళ్ళూరు బుజ్జి వెంటనే ఈ సమస్యను చరవాణి ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంభందించిన అధికారులను వెంటనే ఈ సమస్యను పరిష్కరించమని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ. మేస్తి ఉదయ్. సెక్రటరీ ముని రాజేశ్వరి వెంటనే తమ సిబ్బందితో జెసిబి సహాయంతో మురుగునీటి సమస్యను పరిష్కరించారు. స్థానికంగా ఉన్న ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## తిరుచానూరు పద్మావతి అమ్మవారికి గొడుగుల సమర్పణ



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాల వాహన సేవలలో అమ్మవారికి అత్యంత ఇష్టమైన గజవాహనం రోజున అమ్మవారి వాహన సేవకు అలంకరించేందుకు చెన్నై హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.ఆర్ గోపాల్ జీ ఆధ్వర్యంలో ఐదు గొడుగులను అమ్మవారికి కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల తనను కలసిన మీడియా ప్రతినిధులతో చెన్నై హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.ఆర్ గోపాల్ జీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో గరుడ వాహనం రోజున. అలాగే తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో గజవాహనం రోజున గొడుగులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ గొడుగులను ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్‌కు అందజేశారు. ఆలయ అధికారులు వారికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ చలపతి, వాహనం కీపర్ సుభాష్కర్, ప్రసాదాల ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

### పల్లకీ సేవలో ఆకట్టుకున్న చండ మేళం, లెస్యూమ్స్ నృత్యం, కోలాటాల ప్రదర్శనలు

తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం పల్లకీ సేవలో చండ మేళం, చండ మేళం, లెస్యూమ్స్ నృత్యం, కోలాటాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12 కళాబృందాలు 250 మంది కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. కర్ణాటక ఉడిపిలోని పాలిమర్ మఠంకు చెందిన బెల్ కలై చండీ మేళం బృందం 5 ఏళ్లుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చండమేళం(కేరళ డ్రమ్స్) వాయిస్తున్నారు. ఈ బృందంలో మొత్తం 8 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేశారు. కర్ణాటక రాష్ట్రం మైసూరుకు చెందిన 33 మంది యువతులు లెస్యూమ్స్ నృత్యం, తిరుపతి ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో మోహిని అవతారం నృత్యరూపకం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటాల ప్రదర్శన ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన 25 మంది యువతుల బృందం, కొమ్ము – కోయ, గోండు డ్యాన్స్ లతో నయనానందకరంగా సాగింది. కర్ణాటకకు చెందిన 17 మంది యువతులు ఒడిసి నృత్యం, రాజమండ్రికి చెందిన 30 మంది యువతుల సాంప్రదాయ జానపద నృత్యం, పలమనేరుకు చెందిన 15 మంది కళాకారుల కీలుగుర్రాలు, అనంతపురం శ్రీకృష్ణ నాట్య మండలికి చెందిన 30 మంది యువతుల గోపి కృష్ణ నృత్యాలు భక్తులను పరవశింప చేశాయి.

## నియోజకవర్గ ప్రజలకు దర్శనం కల్పించడం ఆనందకరం

### ప్రభుత్వానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ప్రతి నెల మొదటి మంగళవారం తిరుపతి స్థానికులతో పాటు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు, అలాగే రేణిగుంట ప్రజలకు తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించడం పట్ల చాలా ఆనందంగా ఉందని చంద్రగిరి శాసనసభ్యుడు



పులివర్తి నాని హర్షం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్య అప్పటి టిడిపి పాలనలో ప్రతి నెల మొదటి మంగళవారం స్థానికులైన తిరుపతిఅర్బన్, తిరుపతి రూరల్, అదేవిధంగా తిరుమల స్థానిక ప్రజలకు దర్శనం కల్పించారన్నారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2019-24 మధ్య ఐదేళ్ల కాలంలో స్థానికులకు కల్పిస్తున్న దర్శనాన్ని రద్దు చేయడం చాలా బాధాకరమన్నారు. 2024ఎన్నికల ప్రచారంలో అప్పటి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే గత నెల నవంబర్లో జరిగిన టిటిడి పాలక మండలి మొదటి సమావేశంలోనే బోర్డు చైర్మన్ బి ఆర్.నాయుడు స్థానికులకు తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తామని తీర్మానం చేయడం గొప్ప విషయం అన్నారు. అదే కాకుండా,కేవలం తిరుపతి,తిరుమల స్థానికులకు కాకుండా,చంద్రగిరి అలాగే రేణిగుంట ప్రజలకు కూడా దర్శనం కల్పించాలని తాను ఒక ఎమ్మెల్యేగా వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దానికి స్పందించిన టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడు సానుకూలంగా స్పందించి. నేడు చంద్రగిరి, రేణిగుంట ప్రజలకు కూడా దర్శన అవకాశం కల్పించడం పట్ల ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గతంలో తిరుమల శ్రీవారి దర్శనం కోసం స్థానిక తిరుపతి,చంద్రగిరి ఎమ్మెల్యేల ఇంటి వద్ద ప్రజలు పడిగాపులు కాసేవారిని అన్నారు. కానీ ఈరోజు ఎన్డీఏ కూటమి పాలనలో ప్రజలకు అలాంటి అవస్థలు లేకుండా, ప్రతి నెల మొదటి మంగళవారం స్థానిక ప్రజలకు ఉచితంగా దర్శన భాగ్యం కలగటానికి కారణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు చంద్రగిరి నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

## కల్లూరు కండ్రిగ బాధితుడి సమస్యకు స్పందించిన కలెక్టర్

### ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేగా ప్రసాద్ చొరవతో బాధితుడికి న్యాయం

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్ సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ సమీపంలోని సత్యసాయి కళ్యాణ మండపం నందు సోమవారం సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆర్డీఓ సూళ్లూరుపేట కిరణ్మయి తో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సూళ్లూరుపేట డివిజన్ పరిధిలోని డివిజనల్ అధికారులు, మండల అధికారులు తదితరులు హాజరయ్యారు. కంప్యూటర్ల ఏర్పాటుతో అర్జీ దారుల గ్రీవెన్స్ నమోదు చేసి రసీదు ఇచ్చిన



అనంతరం జిల్లా కలెక్టర్ వారి సమస్యలను సావధానంగా వింటూ పరిష్కార దిశగా అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. దొరవారిసత్రం మండలం పరిధిలోని కల్లూరు కండ్రిగలో టీడీపీ నాయకుడు దేగా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇటీవల నవంబర్ 9న కల్లూరు కండ్రిగకు చెందిన చింతపూడి విజయభాస్కర్ వేణుంబాకం సచివాలయంలో ఎలక్ట్రికల్ జేఎల్ఎంగా పని చేస్తున్నారు. కరెంటు అధికారులు నిర్లక్ష్యంతో కల్లూరు కండ్రిగకు చెందిన చింతపూడి విజయభాస్కర్ విద్యుత్ షాక్‌తో ప్రమాదానికి గురయ్యాడు. అధికారులు పట్టించుకోకపోగా టీడీపీ యువ నాయకుడు దేగా ప్రసాద్ స్థానిక అధికారులను వివరణ అడగగా ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకొనిపోయి వివరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కొద్ది రోజుల్లో నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయం కల్లూరు కండ్రిగ గ్రామస్తులకు విషయం తెలియగా కల్లూరు కండ్రిగ గ్రామ ప్రజలు దేగా ప్రసాద్‌ని అభినందిస్తూ ఇలాంటిసేవలు ఇంకా ఎన్నో చేయాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## 14 మంది ఎర్రచందనం దొంగలు అరెస్టు

### రెండు వాహనాలు, రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:**

ఏర్పేడు సమీపంలోని నిషేధిత అటవీ ప్రాంతంలోకి చొరబడుతున్న 14మంది ఎర్రచందనం దొంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు వాహనాలు, గొడ్డళ్ల, రంపాలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్‌ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ పర్యవేక్షణలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసరెడ్డిల మార్గనిర్దేశంలో ఆర్ఐ కె.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ ఆదివారం రాత్రి తిరుపతి జిల్లా కృష్ణాపురం ఫారెస్ట్ సెక్షన్లో ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు తనిఖీ చేపట్టారు. చింతలపాలెం సమీపంలోని నిషేధిత అటవీ ప్రాంతంలో ఒక ఇన్నోవా, బొలేరో గూడ్స్ వాహనాల్లో కొంతమంది దిగుతూ కనిపించారు. అనుమానించిన టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని చుట్టుముట్టగా, పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వారిని పట్టుకోగా, వారి వద్ద పిడిలేని ఇనుప బారిసలు, గొడ్డళ్లు, రంపపుచుట్ట, వంట చేసుకోవాడానికి అవసరమైన సామగ్రి కనుగొన్నారు. వాటితో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుని, అడవిలోకి చొరబడేందుకు వచ్చిన 14మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో 13మంది తమిళనాడుకు చెందిన వారు కాగా, ఒకరు చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఉన్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఈఎస్ఐలో అందుబాటులోకి ఎక్స్ రే సేవలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎక్స్రే సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్యాంబాబు తెలిపారు. సోమవారం పున ప్రారంభమైన ఎక్స్ రే యంత్రాన్ని వైద్యులతో కలిసి శ్యాంబాబు పరిశీలించారు. రెండేళ్ల తర్వాత పూర్తిస్థాయిలో ఎక్స్ రే సేవలు రోగుల సేవలోకి అందుబాటులోకి తీసుకొచ్చామని, ఇప్పుడు వెన్నుముకను కూడా ఎక్స్ రే తీసుకునే విసులుబాటు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆంజనేయులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బండి చలపతి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బండి చలపతి ఎన్నికయ్యారు. నవంబర్ 27 నుంచి 30 వరకు విజయనగరంలో ఏఐఎస్ఎఫ్ 49 వ రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ఇందులో జాతీయ రాష్ట్ర నాయకత్వం బండి చలపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బండి చలపతి మాట్లాడుతూ తనకు రాష్ట్ర సహాయ కార్యదర్శి గా అవకాశం కల్పించిన ఏఐఎస్ఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి జిల్లా సిపిఐ పార్టీ సమితికి కృతజ్ఞతలు తెలియ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిస్కారం కోసం తన శక్తిని మించి పనిచేస్తానన్నారు. విద్యార్థి ఉద్యమ జీవితం లో నాకు మద్దతుగా నిలిచిన తల్లి, తండ్రులకి రుణపడి ఉంటానని తెలియజేశారు.

## ఐఎంఏ అధ్యక్షుడు ఆర్ఆర్ రెడ్డికి ఘన సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ రాయవరం రామనారాయణరెడ్డిని బాలాజీ నర్సింగ్ గ్రూప్ ఆఫ్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఘనంగా సత్కరించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం అశోకా ప్యాలస్ హొటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి అంచలంచెలుగా ఎదిగి నేడు సమాజంలో మంచి డాక్టర్‌గా గుర్తింపు పొంది సేవా భావంతో ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. టిటిడి మెడికల్ అధికారిగా ఉన్న సమయంలో అయిన చేసిన సేవలును కొనియాడారు. రానున్న కాలంలో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ ఆర్ఆర్ రెడ్డిని గజమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్యామ్ బాబు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ వర్ల మధుసూదన్, డాక్టర్ శ్రీకర్ రాజు పాల్గొన్నారు.

## శ్రీనివాసులు రెడ్డి మృతికి సంతాపం



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు,గంగవరం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. సీనియర్ నాయకులైన శ్రీనివాసులు రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మండల టిడిపి నాయకులతో కలిసి మృతుని స్వగ్రామం కీలపల్లి గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలోఎమ్మెల్యే తో పాటు గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, మొగిలి రెడ్డి మునస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంచుల దుకాణంలో చోరీ



**పలమనేరు, మేజర్ న్యూస్:** సంచుల దుకాణంలో చోరీ జరిగిన సంఘటన పట్టణంలోని రంగ మహల్ వద్ద చోటుచేసుకుంది. అదేవిధంగా వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉన్న పెవిలిన్ బిల్డింగ్ లో గుర్తు తెలియని వ్యక్తులు తలుపు బీగాలు తొలగించి అందులో ఉన్న క్రికెట్ ఆడే ఐదు బ్యాట్లు చోరీ చేశారు. ఒక్కో బెట్టు ధర 20వేలు మొత్తం లక్ష రూపాయలు ఉంటుందని బాయ్స్ ఆఫ్ కోచ్ బాలు,బాలాజీ,పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా రంగ మహల్ వద్ద సంచుల దుకాణంలో తలుపు పగలగొట్టి లోనికి వెళ్లి 30వేలు నగదు చోరీ చేశారని యజమాని పుగలేంద్పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రైస్తవ యువజన సమాజం కార్యవర్గం 2024-25 ఎన్నిక

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు సెయింట్జేమ్స్ లూథరన్ చర్చ్ వాకాడు క్రైస్తవ యువజన సంఘం ప్రెసిడెంట్-వి.యశ్వంత్ జోనా ఎన్నికయ్యారు. వైస్-ప్రెసిడెంట్ గా డి.జాన్సన్, సెక్రటరీ గా జి.ప్రవీణ్ కుమార్, జాయింట్-సెక్రటరీగా ఎం.సంతోష్ దేవానంద్, ట్రెజరర్‌గా టి.నిశీల్, సభ్యులుగా వై.జశ్వంత్, బి.మోషే,కాటేజ్ ప్రేయర్ కన్వీనర్‌లుగా జి ప్రణీత్, బి.సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు.



## జియో ట్యాగింగ్‌పై అపోహలు వద్దు

**- ఏం.ఎస్.ఎం.ఈ, ఎన్.పి.సి.ఐ. పోర్టల్ లో మీ వివరాలు నమోదు చేసుకోండి - కమిషనర్ ఎన్.మౌర్య**




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగలపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న జియో ట్యాగింగ్ పై ఎవరికి అపోహలు వద్దని, మీకు వచ్చిన ఓటిపిని సచివాలయ కార్యదర్శులకు చెప్పి సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతోను, ఆన్లైన్ ద్వారా సచివాలయం కార్యదర్శులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. జియో ట్యాగింగ్ కొరకు వెళ్తే ప్రజలు సహకరించడం లేదని పలువురు కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నివసిస్తున్న వారి యొక్క వివరాల కోసం నగరపాలక సంస్థ సచివాలయం సిబ్బంది కావాల్సిన సమాచారం సేకరిస్తున్నారని అన్నారు. ఇందులో ఎటువంటి మోసాలకు తావు లేదన్నారు. మా ఇళ్లకు జియో ట్యాగింగ్ అవసరం లేదని ఆదాయపన్ను చెల్లించేవారు, అపార్ట్మెంటువాసులు కొందరు తిరస్కరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అలాంటి అపోహాలొద్దని, ఇది పూర్తిగా ప్రభుత్వం చేస్తున్న సర్వే అని. అందరూ సహకరించాలని కమిషనర్ అన్నారు. జియో ట్యాగింగ్ అనేది ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు మాత్రమే కాదు, ప్రతి ఇల్లూ ట్యాగ్ అయితే ఎలాంటి సందర్భాలలోనైనా ప్రభుత్వం వేగంగా స్పందించేందుకు వీలుంటుందని అన్నారు. మ్యాపింగ్ వలన ఒక ప్రాంతంలో ఎంతమంది నివసిస్తున్నారు, వారికి మౌళిక అవసరాలు అయినా రోడ్లు, కాలువలు, త్రాగునీరు వంటి ఇతర సమస్యలు తీర్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంచనా ప్రభుత్వం వద్ద ఉంటుందని అన్నారు. ఏదైనా విపత్తులు జరిగినప్పుడు ఆయా ప్రాంతంలో ఉన్న వారికి సహాయక చర్యలతో పాటు అందరికీ లబ్ధిచేకూరేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. తమ సచివాలయ సిబ్బంది ఇళ్లను సందర్శించి వివరాలు సేకరిస్తారని, ఫొటో తీసి యాప్ లో నమోదు చేస్తారన్నారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బందికి ఓటిపీ చెప్పి, లేదా బయో మెట్రిక్ వేసి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. అలాగే ప్రభుత్వ పథకాల పొందేందుకు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్.పి.సి.ఐ) ప్రకారం ప్రతి ఒక్కరికీ ఆధార్ లింక్ అయినా బ్యాంక్ అకౌంట్ ఉండాలని అన్నారు. ఉదయం అనే పోర్టల్ ద్వారా ఏం.ఎస్.ఎం.ఈ. రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని, ఇందులో అన్ని ఎం.ఎస్.ఎం. ఈ. లు నమోదు చేసుకోవాలని అన్నారు. తద్వారా కేంద్ర పథకాలను పొందవచ్చునని, అలాగే వడ్డీ రాయితీ పథకాలు వస్తాయని, అన్నారు. సరళమైన పద్ధతిలో వాయిదాలు చెల్లించేందుకు వీలుంటుందని తెలిపారు. ఇందులో నమోదు చేసుకోవడం ద్వారా తక్కువ విద్యుత్ బిల్లు తో పాటు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రభుత్వ టెండర్లకు అర్హులు అవుతారని అన్నారు. ఇదే విషయాలను అధికారులు ప్రజలకు తెలిపి జియో ట్యాగింగ్, ఎన్.పి.సి.ఐ, ఎం.ఎస్.ఎం.ఈ, సర్వీసులు వంద శాతం పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ లోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ఎలిఫెంట్ హబ్ ఏర్పాటుకు మొదలైన చర్యలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు కౌండిన్య అటవీ ప్రాంత గ్రామాలపై తరచూ జరుగుతున్న ఏనుగుల దాడులను అరికట్టే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి ఈ ప్రాంతంలో ఎలిఫెంట్, టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో పంట,ప్రాణ నష్టం వాటిల్లకుండ ఉండేందుకు అవకాశం ఉంటుందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సాధించారు. దీంతో పలమనేరు మండలంలోని ముసలమడుగు అటవీ ప్రాంతంలో ఎలిఫెంట్ హబ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని ఇప్పటికే అధికారులు గుర్తించారు. అయితే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన నిధులు సైతం అటవీ శాఖ ఖాతాలో ఉండడంతో మొదటిసారి జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ప్రాజెక్టుకు సంబంధించిన నివేదికను అటవీ శాఖ మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్‌కు స్థానిక ఎమ్మెల్యే అందించి విన్నవించారు. దీనిపై నాటి నుంచి నేటి వరకు ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహిస్తూన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సైతం పలమనేరు ఎఫ్ఆర్ఓ నారాయణతో ఆయన పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రెండు వారాలుగా సుమారు 20 మందికి పైగా ఎలిఫెంట్ ట్రాక్టర్స్, అటవీ సిబ్బంది కర్ణాటక ప్రాంతంలో శిక్షణ పొందుతున్నారని, ప్రాజెక్టు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించి ఉన్నతాధికారులకు సైతం పంపడం జరిగిందని ఎఫ్ఆర్వో ఎమ్మెల్యేకు వివరించారు. ఈ ప్రాజెక్టుల ప్రధానంగా మదపటేనుగులను కట్టడి చేసేందుకు క్రాల్ ఏర్పాటు, శిక్షణ పొందిన ఏనుగుల కొరకు ఎన్ క్లోజర్, సిబ్బంది క్వార్టర్స్, డిస్పెన్సరీ ఏర్పాటుకు అంచనాలు సైతం సిద్ధం చేయడం జరిగిందన్నారు. వీలైనంత త్వరగా టూరిజం హబ్ ఏర్పాటయ్యేందుకు అవసరమైన చర్యలను చేపడుతున్నామని ఆయనకు తెలియజేశారు. తక్కువ వ్యయంతో ప్రాజెక్టు పూర్తి కావాలనే పరిమితి పెట్టుకోక మంచి టూరిజం హబ్ ఏర్పాటయ్యేలా చొరవ చూపాలని నిధుల అంశంలో ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏదేమైనా త్వరలో పలమనేరు ప్రాంతం ఎలిఫెంట్, టూరిజం హబ్ గా ఏర్పాటు అవుతుండడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## శ్రీకాళహస్తి ఎంపీడీవోపై విచారణ జరపండి

**- సీపీఐ నేత జనమాల గురవయ్య**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఫీక్ ఖాన్ అవినీతిపై విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపీడీవో రఫీక్ ఖాన్ గత ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ సిబ్బందికి వేతనాలు విడుదల చేయించానని చెప్పి ఒక్కొక్కరి నుంచి 5 వేలు లెక్కన 79 వేలు తన ఖాతాకు ఫోన్ ఫే ద్వారా వేయించుకున్నారని జనమాల గురవయ్య ఆరోపించారు. ఈయన ప్రజా ప్రతినిధులు పేరు చెబుతూ మరి కొంతమంది దగ్గర డబ్బు వసూలు చేశారన్నారు. మామూళ్లు ఇవ్వకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామంటూ ఉపాధి హామీ సిబ్బందిని రఫీక్ ఖాన్ వేధింపులకు గురి చేస్తున్నారని జనమాల గురవయ్య ఆరోపించారు. ఉపాధి హామీ గ్రామ సభలకు షామియానాలు వేయకుండానే 60 వేలు నొక్కేశారన్నారు. మామూళ్లు ఇవ్వలేదని కొంతమంది ఉపాధి సిబ్బందిని ఈయన విధులు నుంచి శాశ్వతంగా తొలగించారని జనమాల గురవయ్య తెలిపారు. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే అన్నారు. ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపితే ఎంపీడీవో రఫీక్ ఖాన్ అవినీతి వెలుగు చూస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రఫీక్ ఖాన్ అవినీతిపై విచారణ జరపక పోతే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని జనమాల గురవయ్య హెచ్చరించారు.

## వాకాడులో నేదురుమల్లితో పలు సమస్యలపై చర్చలు జరిపిన వైసీపీ నాయకులు



**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడులోని నేదురుమల్లి నివాసంలో సోమవారం కోట, వాకాడు మండలాలకు చెందిన వైకాపా నాయకులు రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ మాజీ చైర్మన్, వెం కటగిరి నియోజక వర్గ ఇన్చార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో భేటీ అయ్యారు. పెంగల్ తుఫాను తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు వల్ల పంట నష్టాలు రోడ్లు అధ్వానంగా తయారైన గురించి, స్వర్ణముఖి, చల్ల కాలువ పులి కాలువ కాలువ పొర్లు కట్టలు దెబ్బతిన్న విషయమై వైసీపీ నాయకులు పలు సమస్యలు రామ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు, అదే విధంగా తాజా రాజకీయ పరిణామాలు గురించి కూడా వారితో చర్చించారు. వైకాపా సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి, తూపిలి సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, నెల్లూరు పెంచల రెడ్డి, దువ్వూరు భార్గవ్ రామ్, వాకాటి రవి కుమార్, గూడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, తదితరులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని కలిశారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, తిరుపతి చెన్నారెడ్డి కాలనీ చెందిన తేజేశ్వరి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమసభ్యులు కుటుంబ సభ్యులు తల్లి బాలభారతి, తండ్రి ఈశ్వర్, బికిషోర్ యాదవ్ వీరు కుటుంబ సమేతంగా రాస్ కార్వేటినగరం వృద్ధాశ్ర మంలో అన్నదానం పండ్లు ఏర్పాటు చేయడం జరిగింది.

## వైజాగ్ మారథాన్‌లో శ్రీకాళహస్తి రమణారెడ్డికి బహుమతి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విశాఖ సాగరతీరంలో ఆదివారం వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో సంధ్యా మెరైన్స్ నిర్వహించిన మారథాన్ లో 10 కిలోమీటర్ల విభాగంలో శ్రీకాళహస్తి పట్టణం నిత్య ఫిట్ నెస్ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న రమణారెడ్డికి 60 సీనియర్స్ వెటరన్స్ విభాగంలో మూడవ బహుమతి లభించింది. 10 కె మారథాన్‌లో విశేష ప్రతిభ కనబరచిన రమణారెడ్డిని పలువురు అభినందించారు. శ్రీకాళహస్తి నుంచి నిత్య ఫిట్ నెస్ కేంద్ర నిర్వాహకుడు జ్యోతిరావు ఈ మారథాన్ పోటీలకు కొంతమందిని శ్రీకాళహస్తి నుంచి విశాఖకు తీసుకెళ్లాడు. ఈ బృందంలో రమణారెడ్డి విశేష ప్రతిభ కనబరచి బహుమతి సాధించాడు. 10కె మారథాన్ లో మూడవ స్థానంలో నిలిచిన రమణారెడ్డిని జ్యోతిరావు ,శ్రీకాళహస్తి వాసులు అభినందించారు. ఈ పోటీల్లో శ్రీకాళహస్తి పూర్వ కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు కూడా పాల్గొని ప్రతిభ కనబరిచారు.

## ప్రార్థన మందిరాల భద్రతకు స్మార్ట్ లాక్స్ : రెండవ పట్టణ సీఐ



**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** దేవాలయాలు, ప్రార్థన మందిరాల ప్రత్యేక భద్రతలో భాగంగా సోమవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ నెట్టికంటయ్య ఆధ్వర్యంలో 120 స్మార్ట్ అలారం లాక్స్ ప్రార్థన మందిరాల నిర్వాహకులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి ఐ నెట్టికంటయ్య మాట్లాడుతూ నగరంలోని స్థానిక రెండవ పట్టణ పరిధిలో గల దేవాలయాలు ప్రార్థన మందిరాలలో అవాంఛిత సంఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా స్మార్ట్ అలారం లాక్స్ ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, అర్చకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

- ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు ఎస్ ఆర్ పురం మండలం పాతపాలెం దళితవాడలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు దీనిపై సోమవారం ఉదయం గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు అలాగే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తామస్ కు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఎస్ ఆర్ పురం ఎస్ఐ సుమన్ కార్వేటినగరం సిఐ హనుమంతప్పకు ఫోన్ చేసి అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసినవాడు ఎంతటి వారైనా అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు తెలిపారు.. అంబేద్కర్ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అలాంటి వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం ఇలాంటి పనికిమాలిన పనులు చేస్తే ఊరుకోం అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు.

## అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతతో సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపి, రీ ఓపెన్ కు లేకుండా చూడాలని జిల్లా జాయింట్ శుభం బన్సల్ సంబంధం అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని అన్ని మునిసిపల్ కమిషనర్లు, మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లు, జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులతో జిల్లా జాయింట్ శుభం బన్సల్ పి జి ఆర్ ఎస్ పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, సమస్య పరిష్కారం నిమిత్తం ప్రజలు అందించిన అర్జీలను సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని తెలిపారు. అర్జీదారులు వ్యయ ప్రయాసాలతో మండలాల నుంచి పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్ కు రావడం జరుగుతుందని, వారికి సంబంధిత మండల, డివిజన్ స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి అక్కడే వారికి పరిష్కారం చూపుతూ, వచ్చిన అర్జీలను పిజిఆర్ఎస్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అర్జీలను ఎప్పటికప్పుడు డివిజన్ స్థాయి అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు ఎండార్స్మెంట్ ఇవ్వాలని తెలిపారు. అర్జీల పరిష్కార విషయంలో అలసత్య%శీ% వహించరాదని, నిర్ణీత గడువు లోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా, రీ ఓపెన్ కాకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియను గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి త్వరిత గతిన గడువులోపు పూర్తి చేసేలా ఎంపిడివోలు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్నారెడ్డి జన్మదిన వేడుకలు



**వాకాడు, మేజర్ న్యూస్ :** వాకాడు మండలం టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని టిడిపి యువ నాయకులు చరణ్ రెడ్డి, పంటరంగం అరుణ్, తదితర యువకులు సోమవారం రాత్రి విద్యార్థి నగర్ లో నివాసముంటున్న సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి గృహానికి వెళ్లి భారీ ఎత్తున బాణాసంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, భారీ గజమాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలువారు తెలిపారు. భారీ కేకును కట్ చేసి తినిపించారు. వారందరికీ సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పాతపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** మండలంలోని పాతపాలెం లో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం తెలుసుకున్న పలు నాయకులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్, కార్వేటి నగరం సిఐ హనుమంతప్ప సంఘటన స్థలానికి చేరుకొని దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు . స్థానికుల కథనం మేరకు ... గ్రామంలో 30 సంవత్సరాల క్రితం ఓ చర్చిని నిర్మించారు. ఆ చర్చికి దారి సమస్య ఉండేది . పాతపాలెం గ్రామానికి చెందిన వెంకట ముని నాయుడు దగ్గర ఒక ఎకరా సెటిల్మెంట్ ల్యాండ్ ను పాతపాలెం దళితవాడకు చెందిన త్యాగరాజు 20 సంవత్సరాల క్రితం కొనుక్కున్నారు. గ్రామస్తులు ఆ గ్రామంలో గ్రామ దేవతకు ఊరేగింపు, చర్చికి వెళ్లడానికి త్యాగరాజు కొన్న పొలం ప్రక్కనే కాలి బాటను బండి దారి గా మార్చుకోవడం కోసం కొంత స్థలాన్ని కావాలని పలుమార్లు త్యాగరాజు ను అడిగారు. త్యాగరాజు కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడంతో 2020లో గ్రామస్తులు అందరూ కలిసి త్యాగరాజు పొలం పక్కనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. త్యాగరాజు కుటుంబ ఈ విషయమై గ్రామస్తులపై మా పొలానికి వెళ్లే దారిలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారని కేసు నమోదు చేశారు. కోర్టులో విగ్రహం ఏర్పాటు చేసినందుకు వారికి పెనాల్టీ కూడా వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి విగ్రహం ధ్వంసం కావడంతో పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. పోలీసులు సైతం ఈ దిశగా అనుమానిత వ్యక్తుల నుంచి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## పూతలపట్టు నాయుడుపేట హైవే రోడ్డులో గుంతలు పూడ్చాలి

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో హైవేలో రోడ్డు మరమ్మత్తులు చేయాలని శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు హైవే రోడ్ లో నిరసన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి బాల గురవం బాబు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం లింగం నాయుడు పల్లి పంచాయతీ చెంబేడు రోడ్డు సమస్యపై నిరసన తెలియజేయడం జరిగింది. గత కొన్ని రోజులుగా పడుతున్న పెంగల్ తుఫాను కారణంగా పూర్తిగా దెబ్బతిని ఆ మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులకు నరకప్రాయంగా మారడంతో నిత్యం ఎన్నో ప్రమాదాలకు నెలవుగా నిలుస్తోంది ఈ మార్గంలో ఎన్నో కంపెనీలకు నిలవగా ఉన్నది కావున నిత్యం రద్దీగా ఉండే ఇటువంటి రోడ్డు యొక్క తీవ్రతను తెలియజేయడం కొరకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ రోడ్డు నందు వరి నాట్లను వేసి నిరసన తెలియజేయడం జరిగినది కావున ప్రభుత్వం స్పందించి ఈ రోడ్డును వేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ నాయకులు నాని. కరీముల్లా. మునిరాజా. వేలు శ్రీకాళహస్తి మండల నాయకులు నవీన్. శశి. ధన కుమార్. ధనుష్. తొట్టంబేడు మండల నాయకులు మురళి. రవి రెడ్డి. ఉదయ్. తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 82 అర్జీలు

### అర్జీలకు గడువులోపు పరిష్కారం చూపాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గడువు లోపు సకాలంలో అర్థవంతంగా పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వచ్చిన వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పీ జి ఆర్ ఎస్ అర్జీలను నిర్దేశిత సమయంలోగ పరిష్కరించాలి అని, పెండింగ్ అర్జీలను త్వరిత గతిన గడువులోపు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ -53, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -4, పౌర సరఫరాల శాఖ-1, మున్సిపల్ ఆఫీసు-3, సెర్ప్ - 4, పంచాయతీరాజ్ - 8, దేవాదాయ శాఖ -2, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్- 2, విద్యుత్ శాఖ- 1, పోలీస్ శాఖ- 1, టీడ్కో -2, నీటి సరఫరాల శాఖ -1 వెరసి మొత్తం 82 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## సీఎంని కలిసిన కర్లగట్ట టీడీపీ అధ్యక్షులు గిరిధర్

**శాంతిపురం మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలం కర్లగట్ట పంచాయతీ తెలుగుదేశం పార్టీ



అధ్యక్షులు గిరిధర్ సోమవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరుల శాఖ మంత్రి, యువ నేత నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ శాంతిపురం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మరియు నారా లోకేష్‌కు వివరించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా మండలంలోని కర్లగట్టు పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.ముఖ్యంగా మంచినీటి సమస్య, రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం తదితర సౌకర్యాలను మెరుగు పరిచేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యం :నెలవల రాజేష్

### టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యమని నేను తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని గుండెల మీద చెయ్యి వేసుకొని ధైర్యంగా చెప్పగలిగినటువంటి ఏకైక నీతి, నిజాయితీ గల పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని కావున అందరూ మీమీ గ్రామాల్లో, వార్డుల్లో ప్రతీ ఒక్కరూ కూడా 100రూ చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆపద లో ఉన్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అనిసభ్యత్వం పొందే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని తెలుగుదేశం సభ్యత్వంతో కార్యకర్తలకు గుర్తింపు, భరోసా ఉంటాయనితెలుగుదేశం పార్టీలో సభ్యత్వ కార్యక్రమానికి అనూహ్యస్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ తెలిపారు.. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ మాట్లాడుతూ ప్రజలు, టిడిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపా రు. టిడిపి సభ్యత్వం తీసుకోవడం



సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ అన్నారు. కేవలం 100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల భీమా సౌకర్యం కల్పించేలా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకోవడంతో పేద,బడుగు, బలహీన,వర్గాల ప్రజలందరికీ ప్రమాద బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. టిడిపి కార్యకర్తలు, ప్రజలందరూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ కోరారు.

## అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు :దార్ల రాజేంద్ర

**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** వైకాపా నేతలు నాపై అక్రమ కేసులు బనాయిస్తే భయపడే ప్రసక్తే లేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజల పక్షాన పనిచేసే సమయంలో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటామనితిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల రాజేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ 2019 నుంచి 24 వైఎస్ఆర్సిపి పరిపాలనలో సూళ్లూరుపేట అప్పటి వైసిపి నేతలు ప్రజా ప్రతినిధులు చేస్తున్న అరాచకాలుపై అక్రమాలపై తెలుగుదేశం పార్టీ తరఫున ప్రశ్నించినందుకు నా మీద అన్యాయంగా 12 కేసులు నమోదు చేయించి రౌడీషీట్ ఓపెన్ చేయించడం జరిగిందని అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. వైకాపా మాజీ నామీద అక్రమ కేసులు కట్టించిన బెదిరించిన సోషల్ మీడియాలో మాట్లాడొద్దు అని చెప్పిన ఆగకుండా భయపడకుండా అప్పటి జాతీయ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు , నారా లోకేష్ బాబు, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఆదేశాలు మేరకు గత ప్రభుత్వ వైకాపా నేతలు ఎన్ని ఇబ్బందులు పెట్టిన తప్పుడు కేసులు కట్టించిన భయపడకుండా పోరాటం చేశానని నా మీద అక్రమ కేసులు కట్టినందుకు అప్పుడు కట్టించిన కేసులోనే నాయుడుపేట కోర్టులో మూడు కేసులపై న్యాయస్థానం ముందు హాజరవుతూ ఉన్నానని దార్ల రాజేంద్ర తెలియజేశారు.వారితోపాటు న్యాయవాది పసుల గంగా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### తేదేపా సీనియర్ నేత కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తేదేపా సీనియర్ నేత కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తెలిపారు.రాష్ట్రం అర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హామీలను అమలు చేశా రని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోనే అద్భుతమైన విజయాలు సాధించిందన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ముందు మేం తెలుగువారమని తలెత్తుకుని తిరిగేలా చేసిన ఏకైక సీఎం నారా చంద్రబాబు నాయుడు అని, సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండల సమగ్రాభివృద్ధి సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తోనే సాధ్యమని ఆయన అన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఐదు నెలలలో ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం అందిస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పాలనతో ప్రజలకు భరోసా నింపుతుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని ఆయన అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దోచుకొని రాష్ట్రాన్ని అప్పులపాల్జేశార న్నారు. అలాంటి రాష్ట్రా న్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లేందుకు సీఎం చంద్ర బాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. డీఎస్సీ, లాండ్ టైట్లింగ్ రద్దు, నైపుణ్య శిక్షణ పెంచేందుకు సిల్క్‌సెంటర్లు, పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ జరుగుతోందన్నారు.కేవలం



అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదని, తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిన పాఱ్రీ అన్నారు. నేటికీ సామాజిక న్యాయం నూరుశాతం అమలవుతున్నది ఒక్క టీడీపీలోనే అంటే అతిశయోక్తి కాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి, పథంలో ముందుకు నడిపిస్తున్నా రని సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. అసెంబ్లీలో తండ్రి మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రసంగించడం సంతోషకరమన్నారు. 100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల భీమా సౌకర్యం కల్పించేలా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకోవడంతో పేద,బడుగు, బలహీన,వర్గాల ప్రజలందరికీ ప్రమాద బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. టిడిపి కార్యకర్తలు, ప్రజలందరూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.